www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
మంగళవారం 01, జూలై, 2025 | పేజీలు :12



## బుడమేరు ముంపు నివారణకు ముందు జాగ్రత్త చర్యలు..!

03



03

## మానసిక ఆరోగ్యానికి ప్రాముఖ్యత నివ్వాలి!



06

## విద్యాదానం.. మహాదానం!

### అమెరికాలో సిలికాన్ వ్యాలీ

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ!



- 2026 జనవరి 1 నాటికి క్వాంటమ్ వ్యాలీ పార్క్
- క్వాంటమ్ వ్యాలీకి అనుబంధంగా ఎకోసిస్టం ఏర్పాటు
- డీప్ టెక్నాలజీ, ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు ఏపీలో విస్తృత అవకాశాలు
- బహుళజాతి సంస్థలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- విస్తృత్ టెక్నాలజీలను పాలనలో, ప్రజా జీవనంలో సమ్మిళితం చేయటమే లక్ష్యం
- క్వాంటమ్ వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

**టీపీఎన్, అమరావతి :**

అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఈ క్వాంటమ్ వ్యాలీ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీపై ఏర్పాటు చేసిన నేషనల్ వర్క్ షాప్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజయవాడలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో సీఎం మాట్లాడుతూ "నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ విస్తరణపై చర్చించా. పీపీపీ విధానంలో హైటెక్ సిటీ కట్టాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ తర్వాత ఆ సంస్థ బెంగుళూరు, గురుగాంవ్‌లోనూ ఐటీ భవనాలు కట్టింది. భవిష్యత్‌లో భారత్ అతిపెద్ద ఐటీ హబ్‌గా మారుతుందని అప్పుడే చెప్పాను. ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాను. రాజధాని అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయి. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం. అమరావతికి రావాలని స్టార్టప్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

**2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం ప్రకటించిన వెంటనే అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. "క్వాంటమ్ వ్యాలీ పార్క్‌కు అనుబంధంగా పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసి, వందకు పైగా యూజ్ కేసెస్‌ను పరీక్షిస్తాం. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు. వివిధ ఉపకరణాల నుంచి రియల్‌టైమ్ డేటా విశ్లేషణకు, వ్యవసాయంలో మట్టి తేమ వంటి అంశాలను పర్యవేక్షించడానికి క్వాంటమ్ కంప్యూటింగ్ అవసరం. క్వాంటమ్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ, ఏఐలు ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవం. ఈ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఎరో స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 నుంచి వందశాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తాం. డేటా లేక్‌పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. పౌరుల నివాసాలు జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ఫైల్స్, క్లౌడ్ డేటాలను పాలనలో వినియోగిస్తున్నాం. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా రియల్ టైమ్ డేటా వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటమ్ కంప్యూటింగ్ అవసరం. వ్యవసాయ రంగంలో భూమిలో తేమ, ఎరువుల వినియోగం లాంటి అంశాలను కూడా క్వాంటమ్ కంప్యూటింగ్‌తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు. క్వాంటమ్ టెక్నాలజీలో స్టార్టప్‌లు కూడా వస్తే అవకాశాలు విస్తృతం అవుతాయి. ఫార్మా రంగంలోనూ, వ్యక్తుల ఔషధ వినియోగం వంటి వాటిపై కూడా పరిశోధనలు సాగించవచ్చు. క్వాంటమ్ కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**క్వాంటమ్ టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానం**

క్వాంటమ్ రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని **మిగతా 2వ పేజీలో..**





## పాయింట్ న్యూస్ ఎండీ అరెస్ట్!

**టీపీఎన్, ఏలూరు :**

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫిర్యాదు మేరకు జీలుగుమిల్లి పోలీసులు పాయింట్ న్యూస్ డైరెక్టర్ మూర్తి నాయుడిని అరెస్టు చేశారు. పాయింట్ ఇంగ్లీష్ డైలీలో తన గురించి తప్పుడు మరియు అపకీర్తికరమైన వార్తలు ప్రచురించి తన ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే బాలరాజు ఫిర్యాదుపై పోలీసులు వేగంగా చర్యలు తీసుకుని మూర్తి నాయుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టును సమర్థిస్తూ, జనసేన క్యాడర్‌తో సహా పాలక కూటమి నాయకులు జీలుగుమిల్లిలో ర్యాలీ నిర్వహించి, పోలీసు చర్యకు మద్దతు తెలిపారు. తరువాత కోర్టు మూర్తి నాయుడిని రిమాండ్‌కు పంపింది.

ఈ సందర్భంగా మాట్లాడిన జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, కొంతమంది **మిగతా 2వ పేజీలో..**



### ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షునిగా

# పీవీఎన్ మాధవ్!

- ఐదు సెట్ల నామినేషన్ దాఖలు
- ఈరోజు అధికారికంగా వెల్లడి
- ఆర్‌ఎస్‌ఎస్‌తో మాధవ్‌కు గట్టి అనుబంధం

**టీపీఎన్, అమరావతి : :**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి పీవీఎన్ మాధవ్ ఐదు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ హైకమాండ్ నుంచి ఆయనే అభ్యర్థిగా ఎంపికైనట్లు సమాచారం అందడంతో, ఆశావహులు ఎవరూ అసంతృప్తి వ్యక్తం చేయలేదు, అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాయలసీమ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, పార్థసారధి, సుజనా చౌదరి వంటి పలువురు పోటీపడ్డారు. అందరూ తమ తమ ప్రయత్నాలు చేసినప్పటికీ, హైకమాండ్ నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ నిశ్శబ్దమయ్యారు. మాధవ్ ఎన్నికైన అధికారిక ప్రకటన మంగళవారం విడుదల కానుంది.పౌకల వంశీ నాగేంద్ర మాధవ్ కుటుంబం మొదటి నుంచి బీజేపీతో గట్టి అనుబంధం కలిగి ఉంది. మాధవ్ తన రాజకీయ జీవితాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)తో ప్రారంభించారు. ఆ తర్వాత అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విశాఖ నగర కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శిగా పనిచేశారు. స్వదేశీ జాగరణ్ మంచ్‌లో పూర్తి సమయం కార్యకర్తగా భారతదేశం అంతటా పనిచేశారు. 20032007 మధ్య భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం)లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 20072010 మధ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 20102013 మధ్య జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.2009లో విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2017లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గెలిచారు. 2023లో అదే నియోజకవర్గం నుంచి రెండవ సారి ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయారు.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలోపేతం కావడానికి మాధవ్ నాయకత్వం కీలకం కానుంది. ముఖ్యంగా, ప్రధానమంత్రి మోదీ ఇమేజ్‌ను ఉపయోగించి సభ్యత్వ డ్రైవ్‌ను విజయవంతం చేయడంలో ఆయన పాత్ర ముఖ్యమైనదని భావిస్తున్నారు. బీజేపీ విధానాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో పీవీఎన్ మాధవ్ అద్భుత ప్రతిభ చూపిస్తారని అంచనా. ఆయనకు మంచి వాగ్ధాటి, విషయ పరిజ్ఞానం, మరియు బీజేపీ విధానాలపై స్పష్టమైన అవగాహన ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తాం!

- క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు
- 50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి
- చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకెండ్ చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్‌లో మంత్రి నారా లోకేష్

**టీపీఎన్, అమరావతి :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటలhలో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాపhలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. " ఈ వర్క్ షాప్‌నకు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్ 2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్‌లో రాబోయే సాంకేతిక విప్లవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది" అని అన్నారు

**దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం..!**

"అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ గారు ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్‌కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది" అని చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని.. ఆయన మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు తాను ఏడో తరగతి చదువుతున్నానని చెప్పారు. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుందని.. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్వాంటమ్‌కు చోటు దక్కేలా కృషిచేద్దామని పిలుపునిచ్చారు..




**ఏపీ బ్రెయిన్ క్యాపిటల్‌గా మారుతుంది..!**

"ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్‌లో చేరడం కాదు.. మనమే దారిచూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్‌గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్‌ను ఇంజనీరింగ్‌లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్‌లకు ఈ క్వాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్" అవుతుందన్నారు.

# రసాభాసగా ఏలూరు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం!

- అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం
- చర్చలేకుండా అజెండా ఏకగ్రీవ ఆమోదం



**టీపీఎన్, ఏలూరు :**

నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. అధికార పార్టీ సభ్యులు అజెండాను ఏకపక్షంగా ఆమోదించారంటూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు.. స్థానిక ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 10 అంశాలతో కూడిన అజెండా ను ప్రవేశపెట్టారు. అజెండాలోని అంశాలలో ప్రతిదానిపైన ప్రతిపక్ష కార్పొరేటర్లు నిలదీశారు. దీంతో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం మొదలైంది. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే ఏకపక్షంగా తీర్మానాలు చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యుల ఆరోపించారు. అయినప్పటికీ ఏజెండా లోని 10 అంశాలను చదివి, ఆమోదించడం తో చేసేది లేక ప్రతిపక్ష వైసీపీ కార్పొరేటర్లు వెనుదిరిగారు. అనంతరం మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు నగర అభివృద్ధికి ప్రతివక్కరు సహకరించాలని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ కోరారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలపై మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి 2.20 ఎకరాల స్థలాన్నిఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు. అల్లూరి సీతారామరాజు పేరుతో ఉన్న స్టేడియంలో మన్యం వీరులు శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు అనుమతిస్తూ తీర్మానించామన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణకు ఉపయోగించే క్లాప్ వెహికల్స్ కు సంబంధించిన బకాయిలు 3 కోట్ల 12 లక్షల రూపాయలు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదించిందన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు గోదావరి నుండి వచ్చే జలాలను దెందులూరు సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 2011 వ సంవత్సరంలో నిర్మించారని మేయర్ చెప్పారు. ఆ ట్యాంకు 16.5 మీటర్ల లోతు నీరు నిల్వచేసే సామర్థ్యం వుందన్నారు. ఈ సంవత్సరం 13.5 మీటర్ల వద్ద వాటర్ లెవెల్ వచ్చేసరికి అకస్మాత్తుగా లీకేజీ ఏర్పడిందన్నారు. దీంతో సీఈసీడీవో బృందం ట్యాంకును పరిశీలించి ట్యాంక్ బండ్ పునర్ నిర్మించాలని గట్లు బలోపేతం చేయాలని సూచించారన్నారు. ఆ సూచనలు ఆధారంగా అత్యవసరంగా పనులు చేయవలసి వుందన్నారు. ఆ పనులు నిర్వహణకు 5 కోట్ల 14 లక్షల రూపాయల అవసరమౌతున్నాయన్నారు. 202324 సంవత్సరాల కు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రెండవ ఇన్స్టాల్మెంట్లో గ్రాంట్ కింద వచ్చిన నిధులతో నిర్వహించే పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. స్థానిక అశోక్ నగర్ లో ఉన్న శాంతి వనం, అశోక్ నగర్ బరియల్ గ్రౌండ్ డెవలప్మెంట్ సొసైటీ అభ్యర్థన మేరకు బరియల్ గ్రౌండ్ అభివృద్ధి మెయింటినెన్స్ బాధ్యతలు సొసైటీ వారికి అప్పగించామని మేయర్ నూర్జహాన్ తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ ఏ.భానుప్రతాప్, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, ఎంఈ ఈ.సురేంద్రబాబు అన్ని సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీల విజేతలకు రూ.91.75లక్షల క్రీడా ప్రోత్సాహకాలు!




**టీపీఎన్, విజయవాడ :**

జాతీయ క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో క్రీడాప్రోత్సాహకాలను విడుదల చేయడం వల్ల వారిలో మరింత ఉత్తేజాన్ని రేకెత్తించేందుకు దోహదపడతాయని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ వేదికగా జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగిన 38వ జాతీయ పోటీల్లో గెలుపొందిన ఏపీ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రోత్సాహకాలు విడుదల చేసినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి తలపడి గెలుపొందిన 15 మంది విజేతలకు రూ.91.75లక్షలు విడుదల చేయడం సంతోషదాయకమని వెల్లడించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు అనునిత్యం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలను బలోపేతం చేస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రోత్సాహకాల విడుదలకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, మంత్రివర్గానికి క్రీడాకారులు, శాప్ తరుపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాయింట్ న్యూస్ ఎండీ అరెస్ట్!

మొదటిపేజీ తరువాయి

మీడియా సంస్థలు ఎమ్మెల్యే బాలరాజు గురించి ప్రజల అభిప్రాయాన్ని తప్పుదారి పట్టించేలా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "పోలవరం నియోజకవర్గంలో అద్భుతమైన అభివృద్ధిని తెచ్చిన నాయకుడిపై కట్టు కథలు రాయడం సిగ్గుచేటు," అని ఆయన అన్నారు. "ఎమ్మెల్యే బాలరాజు పనితీరు తనకు తాను సాక్ష్యంగా నిలుస్తుంది. ఇలాంటి ఆధార రహిత జర్నలిజం ప్రజలకు మరియు పత్రికా స్వేచ్ఛకు అన్యాయం చేస్తుంది," అని ఆయన చెప్పారు. పోలీసులు వేగవంతమైన చర్య తీసుకున్నందుకు రవికుమార్ ప్రశంసించారు. ఈ అరెస్టు ప్రజాస్వామ్య సూత్రాలను సమర్థించి, ఎన్నికైన ప్రతినిధుల గౌరవాన్ని కాపాడిందని ఆయన అన్నారు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా, బాధ్యతాయుత జర్నలిజం విలువలను పాటించాలని ఆయన మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేశారు. అడపా నాగరాజు, మునిసెట్టి యుగంధర్, సరిపల్లి సత్యనారాయణ రాజు, గుడెల్లి లక్ష్మీనారాయణ, బుదిపూటి చిరంజీవి, రాయి సుబ్బారావు వంటి స్థానిక జనసేన నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



## హరి జవహర్‌లాల్ పదవీ విరమణ సందర్భంగా

# గవర్నర్ అబ్దుల్ నజీర్ సత్కారం!

**టీపీఎన్, విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ప్రథమ మహిళ సమీరా నజీర్‌లు సోమవారం రాజ్ భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో తన కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్‌లాల్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, రాజ్ భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా డాక్టర్ హరి జవహర్‌లాల్ అందించిన సేవలను కొనియాడారు. డాక్టర్ హరి జవహర్‌లాల్ పరిపాలనా వ్యవహారాలలో అత్యుత్తమ సామర్థ్యం, విషయ పరిజ్ఞానం, మరియు నాయకత్వ లక్షణాలను కలిగి ఉన్న అధికారిగా, కీలకమైన విధానపరమైన అంశాలలో విలువైన సలహాలు, సూచనలు అందించారని పేర్కొన్నారు. రాజ్ భవన్‌లో జరిగే ఎట్ హోమ్ కార్యక్రమాలను డాక్టర్ హరి సమర్థవంతంగా నిర్వహించారని గవర్నర్ అన్నారు. పదవీ విరమణ సత్కారానికి స్పందిస్తూ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ.. గవర్నర్ ఎస్అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నానని.. ఈ పదవిలో తన విధులను నిర్వర్తించడంలో గవర్నర్ నుంచి లభించిన మార్గదర్శకత్వం మరియు మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్ భవన్ అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయం, మద్దతు అందించడం వల్ల సమర్థవంతంగా పనిచేయగలిగానని ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో ఎంతో కష్టపడి ఉన్నత పదవులకు చేరుకున్నానని, ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతో ఇష్టమని, విజయనగరం కలెక్టర్‌గా చేసిన సేవలకు ప్రజల కలెక్టర్‌గా పేరు సంపాదించానని ఆయన చెప్పారు. మానవ సేవను మాధవ సేవగా భావించి పనిచేశానని, దానికి గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు పొందానని డాక్టర్ హరి జవహర్‌లాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.
అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు డాక్టర్ హరి జవహర్‌లాల్ దంపతుల్ని శాలువా మరియు జ్ఞాపికతో సత్కరించారు. గవర్నర్ జాయింట్ సెక్రటరీ శ్రీ పి.ఎస్. సూర్యప్రకాష్, డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. రఘు, రాజ్ భవన్ అధికారులు, సిబ్బంది, డాక్టర్ హరి జవహర్‌లాల్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆయనను ఘనంగా సత్కరించారు.



# అమెరికాలో సిలికాన్ వ్యాలీ అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ!

మొదటిపేజీ తరువాయి

వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారుచేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నాం.
పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటీ కేంద్రంగా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయకమని.. గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారు నిర్వర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటమ్ వ్యాలీ ద్వారా ఒక విజన్.. లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటమ్ కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబీఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది. నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన క్వాంటమ్ టెక్నాలజీ స్టార్టప్‌లను మంత్రి లోకేష్‌తో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు.



# ఏపీ మెగా డీఎస్సీ.. జూలై 1, 2 పరీక్షల కోసం కొత్త హాల్ టికెట్స్..!

**టీపీఎన్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఒక ముఖ్యమైన నవీకరణను విడుదల చేసింది. జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన ఈ పరీక్షలు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కారణంగా వాయిదాపడి, ఇప్పుడు జూలై 1 మరియు 2 తేదీలకు రీషెడ్యూల్ చేయబడ్డాయి. పరీక్షా కేంద్రాలు మరియు తేదీలలో మార్పులు చేయబడినందున, అభ్యర్థులు కొత్త హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ apdsc.apcfss.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. కొత్తగా జారీ చేయబడిన హాల్ టికెట్లపై ముద్రించిన వివరాలను జాగ్రత్తగా ధృవీకరించుకోవాలని మరియు సరైన పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరవ్వాలని అధికారులు అభ్యర్థులకు సూచించారు. ఇదిలా ఉండగా, ఆదివారం నిర్వహించిన ప్రిన్సిపల్ మరియు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) పరీక్షలకు 19,750 మంది రిజిస్టర్డ్ అభ్యర్థులలో 18,231 మంది హాజరయ్యారు. చిత్తూరు జిల్లాలో 97.81%తో అత్యధిక హాజరు శాతం నమోదైంది, ఆ తర్వాత నెల్లూరు 88.04%తో ఉంది. పరీక్షా కేంద్రాలలో సుష్టుగా మరియు నిష్పక్షంగా పరీక్షలు నిర్వహించబడేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు తమ నవీకరించిన హాల్ టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాలని గుర్తు చేయబడింది.

# రొట్టెల పండుగకు పక్కాగా ఏర్పాట్లు : మంత్రి నారాయణ

**టీపీఎన్, నెల్లూరు :**

లక్షలాది ప్రజలు విచ్చేసే రొట్టెల పండుగకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. జులై 6 నుండి పదవ తేదీ వరకు జరిగే రొట్టెల పండుగ ఏర్పాట్లను సోమవారం నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నెల్లూరు నగరపాలక సంస్థకు అందజేసిన క్లీనింగ్ యంత్రాన్ని స్వర్ణాల చెరువులో గుర్రపు డెక్కను తొలగించే పనులకు ఉపయోగిస్తూ మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో దర్గాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అప్పటినుంచి రొట్టెల పండుగకు భారీగా భక్తులు రావడం జరుగుతుందన్నారు. మహిళా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పారిశుధ్యానికి ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేక ప్రణాళిక రచిస్తున్నామన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు రోజుల్లో మిగిలిన పనులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. దర్గాలో 9 కోట్ల నిధులతో ఆధునిక సౌకర్యాలతో విశాలమైన హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, జులై 1 సాయంత్రం బారాషహీద్ దర్గా ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు. మంత్రి నారాయణ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# బుడమేరు ముంపు నివారణకు ముందు జాగ్రత్త చర్యలు!

- **రికార్డ్ స్థాయిలో పనులు పూర్తి : మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ :**

గత ఏడాది విజయవాడ నగరాన్ని ముంచెత్తిన బుడమేరు వరదకు సంబంధించి బుడమేరు గట్టుకు ఏర్పడ్డ మూడు గండ్లను కలుపుతూ 365 మీటర్ల పొడవున చేపట్టిన సీసీ వాల్ నిర్మాణం పూర్తయినట్లు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. సోమవారం ఈ పనుల పరిశీలన అనంతరం మంత్రి మాట్లాడారు. సీసీ వాల్ నిర్మాణానికి సంబంధించిన పనులకు ఏప్రిల్ నెలలో ఆర్థిక ఆమోదం లభించగా మే నెలలో టెండర్లు పిలిచి సీజన్ ప్రారంభం కాకుండానే రికార్డు స్థాయిలో పూర్తి చేయగలిగామన్నారు. సీసీ వాల్ తో పాటు ఏడు కిలోమీటర్లు పొడవున బుడ మేరు ఎడమ గట్టు అర మీటర్ ఎత్తు పెంచి నిర్మిస్తూ బలోపేతం చేస్తున్నామని ఆయన చెప్పారు. అదే విధంగా వెలగలేరు రెగ్యులేటర్ కి సంబంధించి గత ఏడాది వరద వచ్చినప్పుడు గేట్లు ఓపెన్ కాలేదు. అందుకు కారణం గత ఐదేళ్ల పాలనలో కనీసం వారు గ్రీజు కూడా పెట్టలేదు. మెయింటెనెన్స్ పనులు చేయలేదు. దీంతో అప్పట్లో స్థానిక రైతుల సహకారం తీసుకుని జెసిబి లు ఉపయోగించి ఆ గేట్లను తెరవడం జరిగింది. ఇప్పుడు వెలగలేరు రెగ్యులేటర్ కు సంబంధించి మొత్తం 12 గేట్లను 1.8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి త్తవి అమర్చినట్లు మంత్రి చెప్పారు..

అదేవిధంగా విజయవాడకు సంబందించి బుడమేరు పాత ఛానెల్, ఎనికేపాడు యూటీ ప్రస్తుత సామర్థ్యం 4వేల క్యూసెక్కులు ఉంది. దానిని 20వేల క్యూసెక్కులకు పెంచుతున్నాం అన్నారు. దీంతో పాటు, ఎనికేపాడు నుండి కొల్లేరుకు వెళ్లేటటువంటి బుడమేరు డ్రైన్ 57 కిలోమీటర్లు పొడవునా మొత్తం డీ సిల్టింగ్ చేసుకుంటూ సాఫీగా నీరు ప్రవహించేలా పనులు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కొల్లేరుకు వచ్చే నీటిని కూడా ఉప్పుటేరు మీదుగా సముద్రంలోకి వెళ్లేలా 9 కోట్ల రూపాయల నిధులతో టెండర్లు పిలిచి, అక్కడ పూడిక తీత పనులు కూడా చేస్తున్నామన్నారు. ఆపరేషన్ బుడమేరు శాశ్వత ప్రాతిపదికను పూర్తి చేయడానికి మరో మూడు నాలుగు ఏళ్లే పట్టవచ్చని.. ఆర్థికపరమైన ఆమోదాలు , కేంద్ర ప్రభుత్వం, డిజాస్టర్ మేనేజ్ మెంట్, వీటన్నింటి సహకారంతో, సమన్వయంతో సీఎం చంద్రబాబు నాయుడు త్వరితగతిన పూర్తి చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఆయన సూచన మేరకు అప్పటివరకు వేచి చూడకుండా విజయవాడ నగరానికి భద్రత కోసం తక్షణ ప్రాతిపదికన చేపట్టిన పనులన్నీ పూర్తి చేసినట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహా మూర్తి, కృష్ణా డెల్టా సీఈ రాంబాబుతోపాటు, ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.




# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : మంత్రి కందుల దుర్గేశ్

**టీపీఎన్, కొవ్వూరు :**

కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్, ఆర్డీవో కార్తీధాత్మ సభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు, రాజమండ్రి ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్ మురళీకృష్ణ, డీఎస్పీ జీ దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**టీపీఎన్, విజయనగరం :**

వ్యవసాయాన్ని అభివృద్ధి బాట పట్టించి లాభసాటి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం ఘనంగా జరిగింది. ఛైర్మన్‌గా పివివి గోపాలరాజు, వైస్ ఛైర్మన్‌గా కోరాడ కృష్ణ, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధ్యతలను స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని అభినందించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ధాన్యం డబ్బులు కేవలం రెండు మూడు గంటల్లోనే ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలను సైతం తాము చెల్లించామని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరను అందిస్తున్నామన్నారు. సుమారు 20 ఎకరాల్లో విస్తరించి ఉన్న గజపతినగరం మార్కెట్ యార్డును అభివృద్ధి చేసి, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దాలని, రైతుకు వెన్నుముకగా నిలబడాలని కోరారు. మాజీ కేంద్రమంత్రి, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవిస్తూ విధులను నిర్వహించాలని సూచించారు. చేసిన ప్రమాణాలను నిరంతరం స్మరణలో ఉంచుకోవాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు.

ఏఎంసి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పీవీవీ గోపాలరాజు మాట్లాడుతూ, జిల్లాలోనే మంచి మార్కెట్ కమిటీగా పేరు తెచ్చుకొనేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని, రైతుల బాగుకోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి.రవికిరణ్, మాజీ మంత్రి పడాల అరుణ, వైస్ ఛైర్మన్ కోరాడ కృష్ణకూటమి నాయకులు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, కర్రోతు నర్సింగరావు, మర్రాపు సురేష్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# మానసిక ఆరోగ్యానికి ప్రాముఖ్యతనివ్వాలి!

- **ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా భారత్ అభివృద్ధి సాధిస్తోంది**
- **ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎంఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సుల ప్రారంభం**
- **ముఖ్య అతిథిగా హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి**

**టీపీఎన్, విజయవాడ:**

శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికీ ప్రతి ఒక్కరూ ప్రాముఖ్యతనివ్వాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ప్రజలందరూ మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే వికసిత భారత్ లక్ష్యం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ఇండ్లాస్ హాస్పిటల్స్ నందు ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సులను ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కోర్సుల్లో చేరిన అభ్యర్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ప్రసంగిస్తూ.. ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా మన దేశం అభివృద్ధి సాధిస్తోందని, అభివృద్ధి చెందిన దేశాల నుంచి సైతం మెరుగైన వైద్యం కోసం ప్రజలు మన దేశానికి తరలివస్తున్నారని తెలిపారు. ప్రపంచ స్థాయి వైద్య చికిత్సలు అతి తక్కువ వ్యయంతోనే ఇక్కడ అందుబాటులో ఉండటమే ఇందుకు కారణమని విశ్లేషించారు. మానసిక ఆరోగ్యం పట్ల, మానసిక వైద్యం పట్ల సమాజంలో చిన్నచూపు ఉందని, మానసిక రుగ్మతలతో బాధపడేవారిని చులకనగా చూడటం వల్ల వారు మరింత కుంగుబాటుకు గురవుతున్నారని అన్నారు. మానసిక రుగ్మతలను సైతం ఆరోగ్య సమస్యలుగానే పరిగణించి చికిత్సనందించాలని సూచించారు. మానసిక వైద్య సేవలను మరింత విస్తృతం చేసి, సంపూర్ణ ఆరోగ్య భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మానసిక వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇండ్లాస్ హాస్పిటల్స్ నందు నూతన కోర్సులను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. జాతీయ స్థాయిలో 80 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతుండగా, మన రాష్ట్రంలో ఈ సంఖ్య 76.22 శాతంగా ఉందని తెలిపారు. సినిమాల్లో మానసిక వైద్యులను చులకన చేయడం మానుకోవాలని, ప్రతి ఒక్కరూ మానసిక వైద్యులను గౌరవిస్తూ, మానసిక రోగుల పట్ల సుహృద్భావంతో వ్యవహరించాని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి లక్ష మంది జనాభాకు ముగ్గురు మానసిక వైద్యులు అవసరమని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1100 కోట్లను మానసిక ఆరోగ్యానికి కేటాయించిందని పేర్కొన్నారు. బెంగుళూరులోని నిమ్ హాన్స్ స్థాయిలో విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను తీర్చిదిద్ది, త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షతన నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మానసిక వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని తెలిపారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని ధర్మవరం పట్టు శాలువతో సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.. తాను రచించిన సత్యకాలం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సులకు సంబంధించిన బ్రోచర్లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, ఇండ్లాస్ హాస్పిటల్స్, క్లినికల్ సైకాలజీ విభాగం డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ ఇండ్ల మాట్లాడుతూ.. మానసిక వైద్యాన్ని ప్రజలందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్నామని, ఆ క్రమంలోనే సమాజానికి మరింత మంది మానసిక వైద్య నిపుణులను అందించే లక్ష్యంతో నూతన కోర్సులను ఆవిష్కరించామని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ కోర్సులను ప్రారంభించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సత్యమేవ జయతే..!




# ఉపాధికల్పించే పరిశ్రమలకు వ్యతిరేకం కాదు

**టీపీఎన్, విజయనగరం :**

కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి నేడు ఉన్న కూటమి ప్రభుత్వాలు గత 20 ఏళ్ళుగా కాగినిజెంట్, టీసీఎస్, జిందాల్ లాంటి కంపెనీలకి కారుచౌకగా భూములను కట్ట బెడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయం డి.ఎన్. ఆర్ అమర్ భవన్ లో అయన మీడియాతో మాట్లాదారు. కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులకు అనుసరించి భాదితులకు పరిహారం ఇవ్వాలని కోరారు. పేదలకు ఎక్కడా ఎకరా భూమి కూడా పంచిన పాపాన పోలేదన్నారు. పేద రైతులకి, పేదలకి 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాల లేవని మండిపడ్డారు. భూములలో సాగు చేసుకుంటున్న రైతులను, నివాసం ఉంటున్న పేదలను తొలగించడమే కానీ వారికి భూమి ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వాలకి కార్పొరేట్లకి మాత్రం వేలాది ఎకరాలు భూమిని కారుచౌకగా కట్టబెట్టేస్తున్నారని విమర్శించారు. విజయనగరం జిల్లాలో ఎస్. కోట నియోజవర్గంలో బౌడార ప్రాంతంలో అనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 1100 ఎకరాల్లో 900 ఎకరాలు ప్రభుత్వ భూమిని జిందాల్ కంపెనీకి ఇవ్వతలపెట్టి బాక్సైట్ శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని తలంపుతో ఆనాటి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ రావు నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు. ప్రస్తుత కలెక్టర్ ఇటీవల కాలంలో ఏ ప్రభుత్వము భూసేకరణ జరపలేదని మాట్లాడారన్నారు. భూసేకరణ చేయకుంటే ప్రజాభిప్రాయం ఎందుకు జరిగిందో కలెక్టర్ సమాధానం చెప్పాలన్నారు. ఆనాడు బాక్సైట్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసే తాటిపూడి లాంటి నదీ జలాలు కలుషితం అవుతాయని దీని వలన ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. అరకు, అనంతగిరి మండలాల్లోని బాక్సైట్ ను తవ్వి వెలికి తీస్తే జీవనదులు నశిస్తాయని గిరిజనుల బతుకులు చిన్నాభిన్నం అవుతాయని సిపిఐ తదితర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. ఆనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సిపిఐ తదితర వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులను ఆనాటి అధికార పార్టీ పాలకులు పోలీసులను ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేయించి జైలుపాలు చేసి చీకటి కోణంలో భూములను లాక్కొని జిందాల్ కంపెనీకి కట్టబెట్టారని గుర్తు చేశారు. జిందాల్ కి కేటాయించిన భూముల్లో ఎమ్.ఎస్.ఎమ్.ఇ పార్కులకి సిపిఐ వ్యతిరేకం కాదనీ, 2007 లో ఎకరాకి ఇచ్చిన రూ.4.10 లక్షలు కాకుండా నేడు అక్కడ పలుకుతున్న ధరలకి అనుగుణంగా ధర పెంచి ఇప్పించాల్సిన భాధ్యత ప్రభుత్వం పైనే ఉన్నదన్నారు. భూమి పై ఉన్న సాగు దారులకి కూడా పరిహారం ఇప్పించాల్సిన భాధ్యత కూడా ప్రభుత్వం ఉన్నదన్నారు. తాటిపూడి రిజర్వాయర్ నీటిని ప్రాజక్టు నిర్మాణం చేసిన 20 ఏళ్ళ తర్వాత కేవలం ఎస్. కోట నియోజకవర్గంలో ప్రజలకి త్రాగు, సాగు నీటికే ఉపయోగిస్తామని ఆనాటి పెద్దలకి ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని నేడున్న పరిశ్రమలతో పాటు ఈ ప్రాంతంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకి నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వచ్చే నీటిని పరిశ్రమలకి ఇవ్వాలని సూచన చేశారు. ఆందోళనకారుల పై దాడులను, నిర్భంధాలను, అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియచేశారు. పేదలకి చెందాల్సిన పరిహారంలో అవకతవకలు జరిగాయని అనేక ఆరోపణలు వచ్చాయని దీనిపై తగు న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సహాయ కార్యదర్శి బుగత అశోక్, అలమండ ఆనంద రావులు పాల్గొన్నారు.




# పీ4 పద్ధతిలో పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలి!

- **ఆధునిక వసతులతో వీఆర్ పాఠశాల అభివృద్ధి**

**నెల్లూరు :**

సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన పీ4 విధానంలో జిల్లా నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరులోని ఆధునీకరించిన వీఆర్సీ పాఠశాలలో నర్సరీ నుండి ఐదు వరకు తరగతులు ప్రారంభించారు. ఆధునిక హంగులు అద్దుకొని కార్పోరేట్ పాఠశాలలనే తలదిన్నే విధంగా తయారైన వీఆర్సీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను చూసి తల్లిదండ్రులు అచ్చెరువొందారు. మట్టి అవసరం లేకుండా, నీరు, పోషకాల ద్రావణం ద్వారా కూరగాయలు, పండ్లు లేదా ఇతర మొక్కలను పెంచే పద్ధతైన హైడ్రోపోనిక్స్ లాబ్‌ను పాఠశాలలో ఏర్పాటు చేయటం మంత్రి నారాయణ




ముందు చూపునకు నిదర్శనం. అక్కడకు విచ్చేసిన తల్లిదండ్రులు, చిన్నారులతో మంత్రి నారాయణ ముచ్చటించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా తాను కలలు కంటున్న వీఆర్సీ పాఠశాలకు పునఃర్వైభవం రావడం సంతోషదాయకమన్నారు. పేద తల్లిదండ్రుల సంతోషాన్ని చూశాక తనకు ఆత్మసంతృప్తి కలిగిందన్నారు. గత సంవత్సరం జూన్ మాసంలో ఇక్కడ పర్యటించినప్పుడు ఈ పాఠశాల ఓ చిట్టడవి ని తలపించిందన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి ఈ స్థాయికి తీసుకువచ్చిన పాఠశాల పరిస్థితులను చూసి కలచివేసిందన్నారు. ఆరోజు తీసుకున్న నిర్ణయానికి తన కుమార్తెలు, ఎన్సిసి వారు సహకరించి అత్యున్నత సదుపాయాలు కల్పించి విఆర్సి పాఠశాలను అధునాతనంగా తీర్చిదిద్దారని కొనియాడారు. 5000 మంది చిన్నారులకు అడ్మిషన్లు కల్పించిన విఆర్సి పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జూలై 7వ తేదీన ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా నగరంలోని 54 ప్రభుత్వ పాఠశాలలను నెల్లూరు నగరంలో పుట్టి పెరిగి ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి4 విధానంలో దత్తత తీసుకోవాలని కోరారు. దీనివల్ల దాదాపు పదివేల మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు అధునాతన డిజిటల్ విద్య అందుతుందన్నారు.

జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. అధునాతన వసతులతో కూడిన ఆధునిక డిజిటల్ విద్య పేద విద్యార్థులకు అందించటం జరిగిందని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని వారి పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపే విధంగా చూడాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లినప్పుడే విద్యాబుద్ధులు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. విఆర్సి పాఠశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకమైన తల్లికి వందనం అమలయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఇఓ బాలాజీ రావు, ఇతరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ!

- **33 మందికి 20.51 లక్షలు అందించిన ఎంపి మహేష్ కుమార్**

**పీఎన్, ఏలూరు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 33 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20.51 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచిన ఏడాది కాలంలో రూ.3.50



కోట్లు తమ కార్యాలయం ద్వారా బాధితులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ద్వారా సేవలు పొందవచ్చన్నారు. అత్యవసర సమయంలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు.




# జులై 9 సార్వత్రిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ!

**టీపీఎన్, ఏలూరు :**

మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు, ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడి ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను ఏలూరు జిల్లాలో విజయవంతం చేసేందుకు సీఐటీయు జిల్లా కార్యాలయంలో జిల్లా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో లింగరాజు, ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలనీ డిమాండ్ చేశారు. జూలై 9 వతేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలపాలని నాయకులు కోరారు. సమ్మె సందర్భంగా పట్టణ, మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో వందలాదిమంది ఉద్యోగ కార్మికులతో ప్రదర్శన, సభలు నిర్వహించాలని నాయకులు కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర మోడీ ప్రభుత్వం మార్పు పేరుతో కాలరాస్తుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి రాజు, ఎం నాగమణి, వివిఎన్ ప్రసాద్, కె విజయలక్ష్మి, ఎస్ రాంబాబు, వై సాయికిరణ్, ఎం.దుర్గారావు, పి.సూర్యారావు, హనుమాన్లు, ఎన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు




# పోస్టాఫీస్‌లో ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ ప్రారంభం..!

**టీపీఎన్, ఏలూరు :**

ఏలూరు పోస్టల్ శాఖ ఆర్.ఆర్. పేట, పార్సెల్ హబ్ బిల్డింగు లో ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ (ఐడిసి) ను ఏలూరు తపాలా సూపరింటెండెంట్ సురకత్తుల శ్రీకర్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐడిసి ఏర్పాటు ద్వారా ఏలూరు లోని అయిదు తపాలా కార్యాలయాలు ... ఏలూరు పెద్ద పోస్ట్ ఆఫీస్, వెంకటరావు పేట, నరసింహారావు పేట, ఏలూరు రైల్వే స్టేషన్ , ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో పోస్ట్ మాన్ సిబ్బంది ఒకే కేంద్రం నుండే ఉత్తరాల బట్వాడా చేస్తారన్నారు. ఈ ఐడిసి ద్వారా ఉత్తరాల బట్వాడా వేగవంతంగా , మెరుగైన సేవలు ప్రజలకు అందించే లక్ష్యంతో పోస్ట్ మాన్ సిబ్బందికి మోటార్ బైకుల మీద వెళ్ళే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఈ ఐడిసిలో ఆదివారం ,సెలవు దినాలలో కూడా ఉత్తరాల బట్వాడా జరిగే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు ఈ కొత్తతరహ డెలివరీ విధానం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏలూరు అసిస్టెంట్ తపాలా సూపరింటెండెంట్ డి. శ్రీనివాస రావు, పోస్టల్ ఇన్స్పెక్టర్ యు. చంద్ర శేఖర్, ఐడిసి ఇంచార్జ్ ఎం. శ్రీనివాస రావు , ఏలూరు టౌన్ లో ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలివ్వండి!

**టీపీఎన్, ఏలూరు :**

రాష్ట్రంలో నగరపాలక సంస్థ లు , పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేట మునిసిపల్ ఎస్ఆర్ టు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన గేటు మీటింగ్లో వారు మాట్లాడారు. సంవత్సరాలు తరబడి అతి తక్కువ వేతనాలతో మున్సిపల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సిబ్బంది పనిచేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ నాయకత్వం లోని ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ,కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందిని తాము అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు ఉద్యోగ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, కోశాధికారి బి నారాయణరావు, యూనియన్ నాయకులు నారా శ్రీను, కందుల శ్రీనివాస్, అప్పారావు తదితరులు నాయకత్వం వహించారు.

# మా బడి మా ఊరిలోనే ఉండాలి!

- **ఎస్ వెంకటాపురం ప్రజల డిమాండ్**
- **మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాల నాయకులు**

**టీపీఎన్, కడప :**




మాబడి మా ఊరిలోనే ఉండాలని డిమాండ్ చేస్తూ అట్లూరు మండలంలోని ఎస్.వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రజలు, విద్యార్థులు ఈరోజు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. వీరి ఆందోళనకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీ ఎస్ యూ, ఏఐఎస్బి, డివైఎఫ్ ఐ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ స్కూల్స్ విలీనంలో భాగంగా చెన్నెపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులను కంభగిరి పంచాయతీ, ఎస్. వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారన్నారు. స్కూల్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తెలుసుకోకుండా ఏక పక్షంగా కొంత మంది టీచర్లు, ఎంఈవోలు ఇష్టానుసారంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. చెన్నెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డైస్కోడ్ నెంబర్ 28202802302 ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తమ ఊరిలోనే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణం జిల్లా అధికారులు జోక్యం చేసుకొని చెన్నేపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులను అక్కడే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ ఐ, పీడీఎస్ నాయకులు జయవర్ధన్, వలరాజు, రాహుల్, వీరనాల శివకుమార్, అంకన్నలు పాల్గొన్నారు.



## విద్యాదానం..మహాదానం : మంత్రి శ్రీనివాస్

**విజయనగరం :**

విద్యాదానం మహాదానమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో సుమారు రూ.55లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల భవనాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త కేశవ్‌కుమార్, రౌండ్‌టేబుల్ ఇండియా విఆర్‌టి 77 సంస్థను, కృషి చేసిన వేద యువజన సంఘాన్ని, గ్రామస్తులను మంత్రి అభినందించారు. గ్రామస్తుల సుదీర్ఘ కలను నెరవేరుస్తూ, భవన నిర్మాణాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను కెంగువ గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతించారు. రెండు అంతస్తుల్లో ఆరుగదులతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ఈ పాఠశాల భవనం స్థానంలో మూడు నెలల్లోనే కొత్త భవనాన్ని సామాజిక స్ఫూర్తి నింపిన సంస్థలు, వ్యక్తుల సహకారంతో నిర్మించామని చెప్పారు. పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారి కీర్తి పది కాలాలపాటు నిలిచిఉంటుందని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడే, వారి సహాయానికి అసలైన విలువ వస్తుందని సూచించారు. అతుత్తమ ఫలితాలు సాధించడం ద్వారా జిల్లాలో మంచి పాఠశాలగా గుర్తింపు పొందాలని కోరారు. త్వరలో పాఠశాలకు ప్రహరీగోడను నిర్మిస్తామని చెప్పారు. పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే క్రీడా సామగ్రి కొనుగోలుకు వ్యక్తిగతంగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు.



## పంచాయతీరాజ్ ని బలహీన పరచాలని చూస్తే ఊరుకోం : వెన్నపూస రవీంద్రారెడ్డి

- **కలెక్టర్‌కి వైసీపీ నేతల వినతిపత్రం**

టీపీఎన్, అనంతపురం : దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థని ఇంతగా బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడా లేవని కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులని సైతం రాష్ట్రంలో టీడీపీ నేతలు దోచుకుంటున్నారని వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడాన్ని నిరశిస్తూ వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారంనాడు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యోగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి మాట్లాడారు. దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థని ఇంత బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడ లేవనన్నారు. కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులని సైతం టీడీపీ నేతలు దోచుకుంటున్నారని, కేంద్రం విడుదల చేసిన 15 వ ఫైనాన్స్ నిధులని కూడా దారి మళ్ళించిన చరిత్ర ఈ కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. సర్పంచ్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపి వారి పిల్లలకి చెందాల్సిన తల్లికి వందనం పథకంకి సంబంధించి డబ్బులని కూడా వాడుకొన్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమనన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులపై విచారణ జరిపించాలని కోరారు. సర్పంచ్ల కి తల్లికి వందనం పథకంని వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్ పంచాయతీ కార్యదర్శులకి తక్షణమే పోస్టు ఇచ్చి జీతాలు జమ చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ వినోద్ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బసవ రాజు,బండి కిరణ్, సంయుక్త కార్యదర్శులు సీవీ రంగా రెడ్డి,సాదిక్ వలి, నియోజకవర్గ అధ్యక్షులు మూలి లోకనాథ్ రెడ్డి,విజయ కుమార్,తిప్పే స్వామి ,తిక్కస్వామి,భూతవి సుధాకర్, యోగేష్ రెడ్డి,చిన్న రంగా రెడ్డి జడ్పీటీసీ జె. చంద్ర కుమార్,ఈశ్వరయ్య, నాయకులు కుమెత్త చంద్రశేఖర్ రెడ్డి,రుద్రనంద యాదవ్, రవి కుమార్, ప్రసాద్ గౌడ్, రమేష్, అంజి యాదవ్, బండి పవన్, గోవిందా రెడ్డి,ఎర్రి స్వామి, అది నారాయణ,పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎంపీపీలు, వైఎస్సార్సీపీ పంచాయత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా వికాస కేంద్రం పనుల పునఃప్రారంభం..!

**టీపీఎన్, చంద్రగిరి :**

పట్టణంలోని బాలుర కళాశాల ప్రాంగణంలో క్రీడా వికాస కేంద్రం పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని పునఃప్రారంభం చేశారు. సుమారు 1 కోటి 53 లక్షల రూపాయలతో క్రీడా వికాస కేంద్రం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భగా పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం.. విద్యార్థులకు చదువులతో పాటు, క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ పాలకులు హయాంలో క్రీడా వికాస్ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రగిరి నియోజకవర్గంలో అన్నిరకాలుగా అభివృద్ధి పరుగులు I పెడుతుందని చెప్పారు. సంవత్సర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 937 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆలోచన విధానానికి అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. వైసీపీ పాలకులు సకాలంలో గుత్తేదారులకు మంజూరు అయిన బిల్లులు చెల్లించడంలో అలసత్వం వహించడంతో క్రీడా వికాస్ కేంద్రం సగంలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు, శాప్ బోర్డు మెంబర్ రజనీ, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భూములిచ్చిన రైతులను వెంటనే ఆదుకోవాలి

టీపీఎన్, తాడిపత్రి : రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన ప్రతి రైతునూ వెంటనే ఆదుకోవాలనీ, వారి కుటుంభాల్లోని వారికి ఫ్యాక్టరీలో పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రంగా నాయుడు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అనుబంధ సంఘమైన రైతు సంఘం ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం భాదిత రైతులతో ధర్నా చేశారు. రంగా నాయుడు మట్లాడుతూ భాదిత రైతులందరికి ప్రతినెలా పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల రామ్కో సిమెంట్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల పంట రైతుల పొలాలు పూర్తిగా కాలుష్య కూరలో చిక్కుకొని పంట దిగుబడి రానందున ఆ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న పండ్లతోటల రైతులకు కూడా పంట నష్ట పరిహారం ఫ్యాక్టరీ యజమాన్యం ఇవ్వాలని కోరారు. అనతరం ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిదులు వచ్చి రైతు సంఘం నాయకులతో చర్చించారు. వారం రోజులలో డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతొ రైతులు ధర్నాని విరమించారు. తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరిగింది. తాడిపత్రి పట్టణ సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, రమణ, నాగార్జున, ఈరన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## అవయవ దాతల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శివాజీ

**టీపీఎన్, విజయనగరం :**

అఖిలభారత అవయవదాతల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా షిణగం శివాజీని నియమించినట్లు అఖిలభారత అవయవదాతల సంఘం వ్యవస్థాపకురాలు,సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్(స్పెక్ట్) ఛైర్మన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను శివాజీకి జూన్ 29న సింహాచలం గోశాల వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు.ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు చెందిన శివాజీ జనవిజ్ఞాన వేదిక ద్వారా సైన్స్ ప్రచార ఉద్యమం, అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.శివాజీ మాట్లాడుతూ అఖిలభారత అవయవదాతల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తనకి అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నెరవేరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎస్.వి రమణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ బాలు పాల్గొన్నారు.

## వైసీపీ అక్రమ కేసులు బనాయించింది..!



**టీపీఎన్, కావలి :**

గత వైసిపా ప్రభుత్వం అక్రమంగా (4092023 నాడు) జనసేన నాయకులు 17 మంది మీద పెట్టిన కేసులో సోమవారం నాడు కావలి కోర్టులో వాయిదాకు హాజరయ్యారు. ఏ1 గా ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్‌తో పాటు జనసేన నాయకులు ఉన్నారు. నెల్లూరు జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షుడు చదలవాడ రాజేష్ నాయకుల తరుపున వాదించారు. న్యాయవాది ఈ కేసును ఆగస్ట్ 20వ తేదీకి వాయిదా వేశారు. అనంతరం కావలి జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ అళహరి సుధాకర్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేష్, కృష్ణా డెల్టా రీజినల్ కో ఆర్డినేటర్ నాగరత్నం, టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, కో ఆర్డినేటర్ రిషికేశ్, వీర మహిళ కందుల లక్ష్మి తదితరులు మాట్లాడారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక పాలనలో బయటకు రావాలన్నా భయపడే రోజుల్లో అళహరి సుధాకర్ కావలిలో జనసేన పార్టీ తరపున ఎంతో ధైర్యంగా పోరాటం చేశామనన్నారు. అప్పటి ఎమెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పభుత్వ ఉద్యోగుల చేత ఫ్లెక్సీ ఇష్యూలో 17 మందిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. తాము ఎక్కడ భయపడకుండా వైసీపీ ప్రభుత్వం మీద పవన్ కళ్యాణ్ అండతో పోరాడామన్నారు. అ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం గెలుపుకు కృషి చేశామని తెలిపారు. వైసీపీని ఇంటికి పంపామని తెలిపారు. రాజేష్ మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ పవన్ కల్యాణ్ నియమించిన కావలి ఇంచార్జ సమక్షంలోనే క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అందరూ కలిసి పార్టీ కోసం పనిచెయ్యాలని కోరారు. ఈ కేసులో అళహరి సుధాకర్ , పొబ్బా సాయి, మన్నేపల్లి రిషికేశ్, ఆలా శ్రీనాథ్, తోట చరణ్, సూరిపోగుల రాజేష్, ఉప్పాల వెంకట్ కృష్ణ, తుమ్మలపూడి వెంకట శేషయ్య, బొమ్మల సాగర్, కాకుమాని ఫణికుమార్, సమ్మును వేంకట సుబ్బయ్య, గాడే నాగార్జున, గాడం శెట్టి రవి కుమార్, తిరుమలశెట్టి సుధీర్ నాయుడు, గుడిపల్లి వెంకయ్య, బెల్లంకొండ మస్తాన్, షేక్ నయం ఉన్నారని తెలిపారు. మ ద్దతు తెలిపిన జనసేన నాయకులకు వీర మహిళలకు ధన్యవాదాలు తెలిపారు.



# రుషింగమయ్య, రంగరాయుల విగ్రహాలకు అనుమతివ్వండి..!

**టీపీఎన్, శింగనమల :**

స్థానిక జాతీయ రహదారి సర్కిల్‌లో మహాముని రుషింగమయ్య, శ్రీ రంగ రాయుని చెరువు నిర్మాణ కర్త శ్రీ రంగరాయ ని విగ్రహ ప్రతిష్ట, అన్నదాన ఆశ్రమం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని ఆయా కమిటీల ప్రతినిధులు తహశీల్దారుకు వినతి పత్రం అందచేశారు. గతంలో ఇదే విషయమై కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తహశీల్దారుకు చాలా సార్లు అర్జీ రూపంగా ఇచ్చాని.. కానీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడైనా తమ వినతిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగరాయల సేవా సంఘం సమితి సభ్యులు జక్కల రామ్ చరణ్ యాదవ్, గురు స్వామి, నారాయణ స్వామి, పెద్ద రాముడు, లక్ష్మీనారాయణ రామాంజనేయులు, వెంకటేష్, పుల్లయ్య, నల్లప్ప, జయరాముడు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్రప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ రద్దును ఉపసంహరించుకోవాలి!

**టీపీఎన్, రాయదుర్గం :**

కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏను రద్దు చేయడం ద్వారా ఆర్డీటీ సేవా కార్యక్రమాలకు బ్రేక్ పడటంపై రాయదుర్గం మండలంలోని కొంతానపల్లి గ్రామానికి చెందిన దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంతానపల్లి మల్లికార్జున, కొల్లారప్ప, చిదానంద ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సేవ్ ఆర్డీటీ అంటూ యువత ర్యాలీ నిర్వహించారు. స్థానిక వినాయకసర్కిల్ నుండి పాతబస్టాండ్, లక్ష్మీబజారు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో సేవ్ ఆర్డీటీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంతానపల్లి మల్లికార్జున మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ అందించిన సేవల ద్వారా విద్యతో పాటు, పొలాల అభివృద్ధి, ప్రణాళికా బద్ధమైన ఇళ్ల నిర్మాణాలతో సుందరమైన కాలనీలు, తాగునీటి సౌకర్యాలతో దళిత కుటుంబాలు సమాజంలో ఓ గౌరవ స్థానాన్ని పొందాయన్నారు. దళితులే కాకుండా బీసీ వర్గాల ప్రజలు సైతం ఆర్డీటీ సేవల ద్వారా ఆర్థికంగా బలపడ్డారన్నారు. ఆర్డీటీ ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు నాణ్యమైన విద్య, వైద్యం, క్రీడలు ఇతరత్రా సేవలతో జిల్లాలో లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయన్నారు. దళిత కుటుంబాలకు చెందిన యువతీయువకులు విద్యనభ్యసించి పలువురు ఉన్నతస్థానాల్లో ఉన్నారంటే అది ఆర్డీటీ సంస్థ చలవే అన్నారు. ఆర్డీటీ సంస్థ ఎక్కడకూడా మతం మారమని ప్రచారం చేయలేదన్నారు. నిరుపేదలకు అండగా నిలిచి గౌరవప్రదమైన స్థానం కల్పించిన ఆర్డీటీ సేవలకు సంబంధించిన నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం సరికాదన్నారు. వెంటనే ఎఫ్‌సీఆర్‌ఏ రద్దును ఉపసంహరించుకుని, ఆర్డీటీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం భూరీసర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటరాముడుకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, మంజునాథ్, బ్రహ్మయ్య, సురేష్, వన్నప్ప, రామాంజినేయులు, గంగాధర తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ ప్రశంసలు!

**టీపీఎన్, తాళ్లపూడి :**

మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సోమవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని ప్రశంసించారు. "ప్రతిరోజు ఇలాగే ఉంటుందా" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్ పి ప్రశాంతి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తమ పాఠశాలకు రావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు , మిడ్ డే మిల్ సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేయడం జరిగింది. అంతే ఉత్సాహంతో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు తదితరులు ఉన్నారు.




# సీపీవో సేవలు అభినందనీయం!

**టీపీఎన్, పార్వతీపురం మన్యం జిల్లా:**

జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా ప్రణాళిక అధికారి వీరరాజు పదవీ విరమణ కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. వీర్రాజు దంపతులను ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీర్రాజు సేవాతత్పరతతో వృత్తిని నిర్వహించారన్నారు. అంకితభావంతో సేవలు అందించడం ద్వారా ప్రజల మన్ననలు పొందారన్నారు. సేవాభావంతో పని చేయడం ద్వారా గుర్తింపు వస్తుందన్నారు. సేవలను మార్గదర్శకంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వృత్తిలో సంతృప్తిని పొందానని ఆయన పేర్కొన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించుటకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..!

**టీపీఎన్, ఏలూరు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పించన్ల పంపిణీ లబ్దిదారుల ఇంటివద్దనే నూరుశాతం జరగాలని, సంబంధిత అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లాలో జులై నెల ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల చెల్లింపులు జూలై 1వ తేదీ మంగళవారం ఉదయం 7.00 గంటల నుంచి ప్రారంభించాలన్నారు. జిల్లా లో 2,58,098 మందికి పెన్షన్ల పంపిణీకి రూ. 112.73 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మొదటి రోజునే నూరుశాతం పెన్షన్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనివార్య కారణాలచేత జూలై ఒకటో తేదీన తీసుకోని వారికి జూలై 2 వ తేదీ న పంపిణీ చేయాలన్నారు. జిల్లా లో 5275 మంధి సచివాలయ ,ఇతర ప్రభుత్వ సిబ్బందితో ఫించన్లల పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. . పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించామన్నారు.



# 6న బీఎస్పీ రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి!

**టీపీఎన్, అనంతపురం:**

పార్టీ విస్తరణ, బలోపేతం కోపం ఈ నెల 7న విజయవాడ మహాత్మా గాంధీ రోడ్డు (బందరు రోడ్డు)లోని రాఘవయ్య భవన్లో జూలై 6 వతేదీ జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో తన అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథులుగా జాతీయ కోఆర్డినేటర్, మాజీ ఎంపీ రాజారాం, అతుల్ సింగ్, రాష్ట్ర కోఆర్డినేటర్ బాలయ్య హాజరు అవుతారనన్నారు. విజయవాడకు అనంతపురం జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై, పార్టీ శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి అంకే కుల్లాయప్ప, కోశాధికారి నాగమ్మ, జిల్లా కార్యదర్శి గండికోట నాగ సుబ్బరాయుడు, హరిప్రసాద్, జి. రామాంజనేయులు, సీనా, కొండయ్య, నాగ రత్నమ్మ, రాఘవేంద్రమ్మ, మంజునాథ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.




# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం!

**టీపీఎన్, తుని :**

ప్రజలు పాలకులు ఒకటే అన్న భావాన్ని ప్రజలలో బలంగా నాటేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది ఈ నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది జూలై రెండవ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం విధి విధానాలపై తేటగుంట పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య సోమవారం క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీలకు చెందిన ఇన్చార్జిలకు కన్వీనర్లకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు సుమారు నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు 50 కుటుంబాలను కలుసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు ప్రభుత్వం నుంచి ప్రజలు ఆశిస్తున్న ప్రయోజనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు యనమల రాజేష్ సుర్ల లోవరాజు చింతమనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి గాడి రాజబాబు చొక్కా అప్పారావు అంకంరెడ్డి రమేష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు




# భారతదేశంలో పెరుగుతున్న క్యాన్సర్ భారం!

- **అవగాహన, ముందస్తు గుర్తింపు మరియు నివారణ ఎందుకు కీలకం**




క్యాన్సర్ భారతదేశంలో అత్యంత సవాలుగా మారుతున్న ప్రజారోగ్య సమస్యలలో ఒకటిగా ఉద్భవిస్తోంది. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ (GLOBOCAN) అంచనాల ప్రకారం, 2025లో భారతదేశంలో సుమారు 15.7 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతాయని, ఇది 2020లో నమోదైన 13.9 లక్షల కేసుల నుండి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. ప్రస్తుత ధోరణులు కొనసాగితే, 2040 నాటికి ఈ సంఖ్య 20 లక్షలకు పైగా ఉండవచ్చు. ముఖ్యంగా, స్త్రీలలో క్యాన్సర్ మరణాలు పురుషుల కంటే వేగంగా పెరుగుతున్నాయి, ఇది లింగసున్నితమైన నివారణ మరియు సంరక్షణ వ్యూహాల అవసరాన్ని నొక్కి చెబుతోంది.

**భారతదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్లు**

**స్త్రీలలో క్యాన్సర్లు**

స్త్రీలలో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్లు అత్యంత సాధారణం. రొమ్ము క్యాన్సర్ యొక్క వయస్సుప్రాచీన్య రేటు లక్షకు 26.6 కేసులుగా ఉంది, ఇది అత్యంత సాధారణ క్యాన్సర్‌గా నిలుస్తుంది. వయస్సు పెరగడం, ఊబకాయం, ఆలస్యంగా సంతానం, కుటుంబ చరిత్ర, మరియు BRCA1/2 వంటి జన్యు మార్పులు దీని ప్రమాద కారకాలు. స్వీయ రొమ్ము పరీక్షలు (BSE) మరియు క్లినికల్ రొమ్ము పరీక్షల ద్వారా ముందస్తు గుర్తింపు జీవన రక్షణగా ఉంటుంది. 40 ఏళ్లు పైబడిన మహిళలు ప్రతి సంవత్సరం మామోగ్రామ్‌లు చేయించుకోవాలని సిఫార్సు చేయబడింది.

గర్భాశయ క్యాన్సర్, ప్రధానంగా అధికప్రమాద HPV వైరస్ సంక్రమణ వల్ల సంభవిస్తుంది, ఇది సాధారణ పాప్ స్మియర్ లేదా HPV పరీక్షల ద్వారా నివారించదగినది. అసాధారణ రక్తస్రావం, పొత్తికడుపు నొప్పి, లేదా అసాధారణ ఉత్సర్గ వంటి హెచ్చరిక సంకేతాలను ఎప్పటికీ విస్మరించకూడదు. 9-14 సంవత్సరాల వయస్సులో HPV టీకా వేయించుకుంటే సుమారు 90% గర్భాశయ క్యాన్సర్లను నివారించవచ్చు — అయినప్పటికీ అవగాహన మరియు టీకా గ్రహణం ఇంకా తక్కువగా ఉన్నాయి.

**పురుషులలో క్యాన్సర్లు**

భారతీయ పురుషులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా ఉంది. ఇది పొగాకు వినియోగంతో గట్టిగా సంబంధం కలిగి ఉండి, వాయు కాలుష్యం, వృత్తిపరమైన కార్సినోజెన్‌లకు గురికావడం, మరియు కుటుంబ చరిత్ర వంటి అంశాలు దీనికి దోహదం చేస్తాయి. నిరంతర దగ్గు, ఛాతీ నొప్పి, మరియు వివరించలేని బరువు తగ్గడం వంటి లక్షణాలు వెంటనే వైద్య సహాయం అవసరమని సూచిస్తాయి.

ప్రోస్టేట్ క్యాన్సర్ కూడా ఆయుర్దాయం పెరగడంతో పెరుగుతున్న ఆందోళనకర విషయం. తొలి దశల్లో తరచుగా లక్షణాలు కనిపించక పోవచ్చు, కానీ తరువాత మూత్ర సంబంధిత సమస్యలు లేదా ఎముక నొప్పి వంటివి కనిపించవచ్చు. 50 ఏళ్లు పైబడిన పురుషులకు లేదా అధిక ప్రమాదంలో ఉన్నవారికి PSA రక్త పరీక్షలు మరియు డిజిటల్ రెక్టల్ ఎగ్జామ్‌లు (DRE) ఉపయోగకరమైన స్క్రీనింగ్ సాధనాలు.

**ప్రధాన ప్రమాద కారకాలు**

భారతదేశంలో సుమారు 40% క్యాన్సర్ కేసులు పొగాకు, సంక్రమణలు (HPV మరియు HBV వంటివి), ఊబకాయం, పేలవమైన ఆహారం, మరియు నిశ్చల జీవనశైలి వంటి మార్పు చేయదగిన ప్రమాద కారకాలతో సంబంధం కలిగి ఉన్నాయి. పొగాకు వినియోగం ఒక్కటే నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లకు ప్రధాన భాగాన్ని కలిగి ఉంది, ముఖ్యంగా పురుషులలో. వాయు కాలుష్యం మరియు రసాయన కార్సినోజెన్‌ల వంటి పర్యావరణ గుర్తింపులు కూడా కేసుల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. HPV (గర్భాశయ క్యాన్సర్ కోసం) మరియు హెపటైటిస్ B (కాలేయ క్యాన్సర్ కోసం) వంటి సంక్రమణలు టీకాల ద్వారా నివారించదగినవి, అయినప్పటికీ టీకా కవరేజ్ ఇంకా అసమర్థంగా ఉంది.

**ముందుకు సాగే మార్గం**

చికిత్స సౌకర్యాలు విస్తరిస్తున్నప్పటికీ, నివారణ మరియు ముందస్తు గుర్తింపు అత్యంత ఖర్చుతో కూడుకున్న సాధనాలుగా మిగిలి ఉన్నాయి. ప్రజలలో అవగాహన పెంచడం, టీకా కవరేజ్‌ను మెరుగుపరచడం, మరియు ముఖ్యంగా గ్రామీణ మరియు సేవలు అందని ప్రాంతాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తరించడం భారతదేశానికి అవసరం.ప్రభుత్వం యొక్క ప్రజారోగ్య మిషన్లలో క్యాన్సర్ స్క్రీనింగ్‌లను చేర్చడం, పొగాకు వినియోగదారుల కోసం దృశ్య నోటి తనిఖీలు, మరియు సాధారణ రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు సానుకూల చర్యలు. అయితే, సాధారణ ఆరోగ్య తనిఖీలను ప్రోత్సహించడం, కళంకాన్ని తొలగించడం, మరియు ముందస్తు గుర్తింపు కోసం శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తలలో పెట్టుబడి పెట్టడం కోసం మరిన్ని చర్యలు అవసరం.ఆరోగ్యవంతమైన భారతదేశం ఆసుపత్రులలో మాత్రమే కాకుండా, గృహాలు, పాఠశాలలు, మరియు కమ్యూనిటీ కేంద్రాలలో నిర్మించబడుతుంది——అక్కడ అవగాహన ముందస్తు చర్యకు దారితీస్తుంది, మరియు ముందస్తు చర్య జీవన రక్షణగా ఉంటుంది.




**డాక్టర్. కేఎస్ఎల్ శృతి,**
**ఎండీ, శృతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**






# అంతరాలను తొలగించేది అంతరిక్ష జ్ఞానం!

అంతరిక్ష జ్ఞానం మానవుల మధ్య ఉన్న అంతరాలను తొలగిస్తుంది. శాస్త్ర సాంకేతిక జ్ఞానం మానవ సంబంధాలను పెంపొందించడానికి ఉపయోగపడాలి. 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేసిన చాలా కాలం తర్వాత, శుభాన్సు శుక్ల అంతరిక్షంలో అడుగుపెట్టడం ఒక శుభ పరిణామం. ఇది దేశ ప్రగతిలో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలనుకునే వారికి అంతరిక్షం ఒక అద్భుతమైన రంగం.



భారతీయ వైమానిక దళంలో ఐ.ఏ.ఎఫ్. గ్రూప్ కమాండర్ శుభాన్సు శుక్లకు అరుదైన అవకాశం లభించింది. భూ దిగంతాల మధ్య మానవ సంబంధాలను సమీపంగా చేయడానికి అంతరిక్ష జ్ఞానం కారణమవుతుంది. అంతరిక్ష జ్ఞానం అంతుచిక్కని రహస్యాలను కలిగి ఉంది. మానవుడు అంతరిక్ష పరిశోధన ప్రారంభంలో దైవిక జ్ఞానంపై నమ్మకం లేకపోయినప్పటికీ, అంతిమ పరిశోధన ముగింపులో దైవిక జ్ఞానాన్ని కలిగించేది అంతరిక్ష జ్ఞానం. అంతరిక్ష జ్ఞానం దేవుని చేతిపనిని ప్రచురిస్తోంది.

1984లో సోవియట్ సోయుజ్ టి11 ద్వారా రాకేష్ శర్మ తొలిసారిగా అంతరిక్ష యాత్ర చేశారు. 2015లో చెన్నైలో రాకేష్ శర్మను కలిసే భాగ్యం నాకు లభించింది. ఆలోచనలు ఆకాశం అంత ఎత్తుగా ఉండాలి, కానీ మన నడవడిక నేలమీద ఉండాలి. ఇది మన రోజువారీ జీవితంలో ప్రతిఫలించాలి. భూగోళం ఒక ప్రపంచం, ఈ ప్రపంచంలో అనేక దేశాలున్నాయి. భూమిపై దేశాల మధ్య ఉన్న విభేదాలు, సమస్యలు, నియంతృత్వ పరిపాలనా విధానాలు యుద్ధాలకు దారితీసి, మానవ మనుగడకు ప్రమాదకరంగా మారతాయి. అంతరిక్షంలో దేశాల మధ్య సహకారం మరియు సమన్వయానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.) ఒక ప్రతీక. శుభాన్సు శుక్లతో పాటు అమెరికా, పోలాండ్, హంగేరీలకు చెందిన ముగ్గురు వ్యోమగాములు ఉన్నారు. భూమిపై దేశాలు వేరు, భాషలు వేరు, ఆహారపు అలవాట్లు వేరు, వస్త్రధారణ వేరు, అనేక విషయాలలో విభేదాలు ఉండవచ్చు. కానీ మనుషుల మధ్య సామరస్యత మరియు అనుబంధం కలిగి ఉండటం, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఒక ఉదాహరణగా చూపిస్తుంది. మానవ సంబంధాల బంధాన్ని బలోపేతం చేయడం కోసం స్నేహపూర్వక అనుబంధం ఉండాలి, అణుబాంబు బంధం మానవ వినాశనానికి దారితీస్తుంది.

1984లో రాకేష్ శర్మ సోవియట్ సోయుజ్ టి 11 మిషన్‌లో అంతర్జాతీయ బృందంతో కలిసి సెల్యూట్ టి7 అంతరిక్ష కేంద్రానికి చేరుకొని 7 రోజులు గడిపారు. ఈ మిషన్‌కు సోవియట్ వ్యోమగామి యూరీ మాలిషెవ్ పైలట్‌గా వ్యవహరించారు. నేటి యువతలో తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం కనుమరుగవుతున్న రోజుల్లో, శుభాన్సు శుక్ల అంతరిక్షంలో అడుగు పెట్టిన సమయంలో తన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. తన జీవిత భాగస్వామి అయిన భార్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతరిక్షంలో మొదటిసారిగా అడుగుపెట్టిన యూరీ గగారిన్ కూడా తన కుటుంబ సభ్యులకు, భార్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శుభాన్సు శుక్ల మానవ సహిత అంతరిక్ష కార్యక్రమంలో "మనమంతా కలిసి కట్టుగా సాగిపోదాం" అనే సందేశాన్ని యువతకు అందించారు. ఒక పనిలో అందరూ ఐక్యతగా, భాగస్వాములుగా పనిచేయాలని, అంతరిక్ష జ్ఞానం, ఆసక్తి, ఉత్సాహం, మరియు పరిశోధనల పట్ల యువత మక్కువ పెంచుకోవాలని శుక్ల సందేశం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు అమ్మాయి దంగేటి జహ్నవి నాసాలో అంతరిక్ష యానం కోసం శిక్షణ తీసుకున్నారు. 2029లో అంతరిక్షంలోకి వెళ్లడానికి అర్హత సంపాదించారు. ఇది మన దేశానికి, ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణం. ఇటీవల జహ్నవిని మా ఇంటికి ఆహ్వానించాము. ఆమె మా ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చారు. ఆమెను మొమెంటో, శాలువాతో సత్కరించి, ఆమె అభివృద్ధి అనేక యువతీ యువకులకు ప్రోత్సాహంగా ఉండాలని కోరుకున్నాము.

లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్లో సామాన్య విద్యార్థిగా ఉన్నప్పుడు, ఒక మిత్రుడు నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్.డి.ఏ.) దరఖాస్తు ఇవ్వడంతో శుక్ల, తన 16వ ఏట ఎన్.డి.ఏ.కు దరఖాస్తు చేసుకొని, 2006 జూన్ 17న ఎంపికయ్యారు. శిక్షణ సమయంలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందారు. అంతరిక్ష రంగంలో భారతదేశానికి విశిష్టత ఉంది. మన దేశం ప్రపంచ దేశాలలో సామరస్యత మరియు శాంతి కాంక్షిగా నిలుస్తుంది. రాకేష్ శర్మ 1984లో రష్యా నేల నుంచి నింగిలోకి, శుభాన్సు శుక్ల 2025లో అమెరికా నేల నుంచి నింగిలోకి, మరియు 2027లో మాతృభూమి భారతదేశ నేల నుంచి గగన్యాన్ మిషన్ ద్వారా నింగిలోకి వెళ్లడానికి ఇస్రో కృషి చేస్తోంది.



**జీ శాంతమూర్తి**
**చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు, కార్యదర్శి**





## ప్రవాస భారతీయులుక బిగ్ రిలీఫ్!

- **రెమిటెన్స్ పన్నుపై ట్రంప్ కీలక నిర్ణయం**

ప్రవాస భారతీయులకు యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ గుడ్ న్యూస్ చెప్పారు. లక్షలాది మంది ప్రవాస భారతీయులకు స్వదేశంలోని తమ కుటుంబాలకు పంపే నగదుపై (రెమిటెన్స్) విధించాలని ప్రతిపాదించిన పన్నును ప్రభుత్వం తగ్గించింది. తొలుత 5 శాతంగా ఉన్న ఈ పన్నును తాజాగా ఒక శాతానికే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలకమైన బిల్లు అమెరికా సెనెట్‌లో ఆమోదం పొందింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో ఈ రెమిటెన్స్ పన్నును చేర్చారు. అయితే, బ్యాంక్ ఖాతాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల ద్వారా చేసే నగదు బదిలీలకు ఈ పన్ను నుంచి పూర్తి మినహాయింపు లభించనుంది. కేవలం మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్కుల వంటి మార్గాల్లో పంపే సొమ్ముకు మాత్రమే ఈ ఒక శాతం పన్ను వర్తిస్తుందని బిల్లులో స్పష్టం చేశారు.
ఈ ఏడాది మే నెలలో ఈ పన్నును తొలిసారిగా 5 శాతం చొప్పున విధించాలని ప్రతిపాదించారు. అమెరికా పౌరులు కాకుండా, హెచ్ 1బీ వీసాదారులు, గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఇది వర్తిస్తుందని పేర్కొనడంతో ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఈ నిర్ణయం అమలైతే, ఏటా వారిపై దాదాపు 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,600 కోట్లు) అదనపు భారం పడుతుందని అప్పట్లో అంచనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ఆ ఆందోళన తొలగిపోయింది.



## కర్నాటకలో సీఎం మార్పు..ఎప్పుడంటే?

కర్నాటకలో రాజకీయాలు అనేక మలుపులు తిరుగుతున్నాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరో మూడు నెలల్లో సీఎం సీటుపై కూర్చుంటారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ కు చెందిన పలువురు నేతలు చెబుతున్నారు. అధిష్టానం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. అయితే సీఎం మార్పు విషయంపై హైకమాండ్ చేతుల్లోనే ఉంటుందని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. దీనిపై బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తికి మించిన హైకమాండ్ ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ మరో రెండు , మూడు నెలల్లో కర్నాటకలో సీఎం మార్పు ఉంటుందని వ్యాఖ్యలు చేయడం పెను దుమారం రేపింది.

## మోదీ విదేశీ టూర్ షెడ్యూల్ ఇదే



ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు రెడీ అయ్యారు. జులై 2వ తేదీ నుంచి 8 రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ టూర్ లో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

## భారత్‌పై పాక్ ఆర్మీ చీఫ్ అక్కసు



భారత్‌పై పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మరోసారి విషం వెళ్లగక్కాడు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న టెర్రర్ గ్రూపులకు మద్దతుగా మాట్లాడారు. కశ్మీరీ ప్రజలకు రాజకీయ, దౌత్య, నైతిక మద్దతును పాక్ అందిస్తూనే ఉంటుందని రెచ్చగొట్టే వ్యాఖ్యలు మరోసారి చేశారు. శనివారం పాకిస్థాన్ నావల్ అకాడమీలో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో మునీర్ ప్రసంగిస్తూ ..పాకిస్థాన్‌పై భారత్ రెండుసార్లు అకారణంగా దాడులకు పాల్పడిందని ఆరోపించారు. మరోసారి పాక్‌పై దాడికి పాల్పడితే నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. భారతదేశం ఉగ్రవాదంగా పిలిచేది వాస్తవానికి అంతర్జాతీయ సమావేశాల ప్రకారం చట్టబద్ధమైన పోరాటమే అన్నారు. కశ్మీరీ ప్రజల ఇష్టాన్ని అణచివేయడానికి భారత్ యత్నిస్తోంది. సమస్య పరిష్కారానికి బదులుగా సంఘర్షణను కోరుకుంటోంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దీర్ఘకాలిక వివాదం పరిష్కారం కోసం కశ్మీరీలకు అండగా నిలుస్తామన్నాడు. భారత్ ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతోంది అని అసిమ్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

# అమెరికా ఇరాన్‌తో ప్రత్యక్ష చర్చలు ఎందుకు కోరుకుంటోంది?

- **రష్యా, చైనాకు చెక్ పెట్టేందుకే అమెరికా ఎత్తుగడ**
- **పశ్చిమాసియాలో పట్టునిలుపుకోవడానికి ఆరాటం**



ఇరాన్ అణు కార్యక్రమం అనేక దేశాలకు నిద్రలేని రాత్రులు లేకుండా చేసింది.అణ్వాయుధాలను తయారు చేయకుండా ఆపాలనే ఉద్దేశ్యంతో, అమెరికా, ఇజ్రాయెల్ ఇటీవల ఇరాన్ యొక్క మూడు ప్రధాన అణు కేంద్రాలు ఫోర్డో, నటాంజ్ , ఇస్ఫహాన్‌లపై దాడి చేశాయి. కానీ ఇప్పుడు అమెరికా తన అణు కార్యక్రమానికి సంబంధించి ఇరాన్‌తో ప్రత్యక్ష చర్చలు జరపాలని నిర్ణయించుకుంది. అటువంటి పరిస్థితిలో ఇరాన్‌తో ఈ ప్రత్యక్ష చర్చ వెనుక అమెరికా ఉద్దేశ్యం ఏమిటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి?
ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపడమే అమెరికా అతిపెద్ద లక్ష్యం. టెహ్రాన్ అణు కార్యక్రమం చాలా కాలంగా పాశ్చాత్య దేశాలకు, ముఖ్యంగా అమెరికా , ఇజ్రాయెల్‌కు ఆందోళన కలిగిస్తోంది. అటువంటి పరిస్థితిలో ట్రంప్ ప్రభుత్వం ఇరాన్‌పై ప్రత్యక్ష ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా ఇరాన్‌తో ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని ఉద్దేశించింది.
ఇరాన్ అణ్వాయుధ సార్వభౌమ దేశంగా మారడం తనకు ఇష్టం లేదని ట్రంప్ స్పష్టంగా ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యం పెరగకుండా నిరోధించడానికి ప్రత్యక్ష చర్చలు జరపాలని ఆయన ఒత్తిడి చేస్తున్నారు. ఇరాన్‌కు మధ్యప్రాచ్యంలోని దాని మిత్రదేశాలైన హమాస్, హిజ్బుల్లా , హౌతీ తిరుగుబాటుదారుల పూర్తి మద్దతు ఉంది. వారు ఈ ప్రాంతంలో అమెరికా , దాని మిత్రదేశాలకు సవాళ్లను విసిరారు. అటువంటి పరిస్థితిలో, ప్రత్యక్ష చర్చల ద్వారా ఇరాన్ యొక్క ఈ ప్రాక్సీ గ్రూపుల ప్రభావాన్ని తగ్గించడానికి అమెరికా ప్రయత్నించాలనుకుంటోంది.

**ఇరాన్ తో ప్రత్యక్ష చర్చలు..**

ఇరాన్‌కు దగ్గరగా ఉండటం వల్ల చైనా, రష్యా ప్రభావం మధ్యప్రాచ్యంలో కూడా పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో, రష్యా, చైనా ప్రభావాన్ని తగ్గించడానికి అమెరికా ప్రత్యక్ష చర్చల ద్వారా ఇరాన్‌ను పాశ్చాత్య శిబిరం వైపు తీసుకురావడానికి ప్రయత్నించవచ్చు. అమెరికా ఇజ్రాయెల్ కు ప్రధాన మిత్రదేశం. మధ్యప్రాచ్యంలో ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించడానికి, ఉద్రిక్తతలను తగ్గించడానికి సైనిక సంఘర్షణను నిరోధించే అవకాశాన్ని పెంచడానికి ఇరాన్ తో ప్రత్యక్ష చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని అమెరికా కోరుకుంటోంది.

**ఆంక్షలలో భారీ సడలింపు ఉంటుందా..?**

ట్రంప్ మధ్యప్రాచ్యానికి ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ రాబోయే రోజుల్లో ఇరాన్ అధికారులతో చర్చలు జరుపుతారు. ఈ సమయంలో ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించి రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇరాన్‌పై విధించిన ఆంక్షలలో భారీ సడలింపుకు బదులుగా, టెహ్రాన్ యురేనియం సుసంపన్నత కార్యక్రమాన్ని నిలిపివేయడానికి ఒక ఒప్పందం కుదుర్చుకోవచ్చని చెబుతున్నారు.

**10 అణు బాంబులు తయారీకి సిద్ధం**

ఇటీవలి ఇరాన్ యురేనియం సుసంపన్నతను 60 శాతం అధిక స్థాయికి పెంచిందని.. ఇది అణు బాంబును తయారు చేయడానికి అవసరమైన 90 శాతానికి దగ్గరగా ఉందని నిపుణులు అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (IAEA) మే నెలలో ఇరాన్ వద్ద 10 అణు బాంబులను తయారు చేయడానికి తగినంత యురేనియం ఉందని నిర్ధారించింది.

## ఒకే రోజు 477 డ్రోన్లు, 60 క్షిపణులు.. ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు



రష్యా ఉక్రెయిన్‌ను పొగగా మార్చింది, పుతిన్ జెట్‌లకు వ్యతిరేకంగా పోలాండ్ గట్టిగా నిలబడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X లో మాట్లాడుతూ, "రష్యన్లు మనుగడకు అవసరమైన ప్రతిదాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు" అని అన్నారు. ఈ దాడిలో అనేక ఇళ్లు మరియు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్ తన మూడవ F16 యుద్ధ విమానాన్ని కూడా కోల్పోయిందని ఆయన అన్నారు.
ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు చేసింది. మిస్సైల్స్, డ్రోన్స్ తో విరుచుకుపడింది. ఆకాశం నుంచి బాంబుల వర్షం కురిపించింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 477 డ్రోన్లు, 60 క్షిపణులను ప్రయోగించింది. పుతిన్ సైన్యం దాడులకు ఉక్రెయిన్ చిగురుటాకులా వణికిపోయింది. వాటిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రష్యా దాడుల్లో అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. ఆస్థినష్టం భారీగా జరిగినట్టు సమాచారం.
మధ్యప్రాచ్యంలోన 12 రోజులు ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం భీకరంగా సాగింది. రెండు దేశాలు సీజ్ ఫైర్ కుదుర్చుకోవడంతో పశ్చిమాసియా శాంతించింది. అలా వారం గడిచిందో లేదో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్ పై బాంబులు, మిస్సైల్స్ తో విరుచుకుపడ్డారు. దాదాపు మూడేళ్ల నుంచి వార్ నడుస్తోంది. కానీ రష్యా ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు చేయలేదు. ఇప్పటివరకు ఈ యుద్ధంలో రష్యా నిర్వహించిన అతిపెద్ద వైమానిక దాడిగా నిలిచింది. ఈ దాడిలో ఒక చిన్నారితో సహా 6 మంది గాయపడ్డారు. రష్యా మొత్తం 537 వైమానిక ఆయుధాలను ప్రయోగించింది. వాటిలో 477 డ్రోన్లు, డెకాయ్‌లు, 60 క్షిపణులు ఉన్నాయని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. వీటిలో 249 కూల్చివేయబడ్డాయి.. అయితే 226 ఆయుధాలు ఎలక్ట్రానిక్ జామింగ్ కారణంగా లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయని చెబుతున్నారు.

**ఉక్రెయిన్ తన మూడవ F-16 యుద్ధ విమానాన్ని కోల్పోయింది.**

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X లో మాట్లాడుతూ రష్యన్లు మనుగడకు అవసరమైన ప్రతిదాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నామన్నారు. ఈ దాడిలో అనేక ఇళ్లు , మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్ తన మూడవ F16 యుద్ధ విమానాన్ని కూడా కోల్పోయిందన్నారు. శాంతి చర్చలకు ఓకే అని చెబుతూనే పుతిన్ ఇలా దాడులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఒక వారంలో 114 క్షిపణులు, 1270 డ్రోన్లు, 1100 బాంబులు**

రష్యాకు ఒకేసారి బహుళ దాడులు చేయగల సామర్థ్యం ఉన్నంత వరకు, అది వెనక్కి తగ్గదని ఉక్రెయిన్ అధ్యక్షుడు హెచ్చరించారు. గత వారంలోనే రష్యా 114 కి పైగా క్షిపణులు, 1270 డ్రోన్లు , 1100 కి పైగా గ్లైడ్ బాంబులను ప్రయోగించిందని అన్నారు.

**ఆయుధాలు ఇవ్వండి**

రష్యా దాడుల నుంచి రక్షించుకునేందుకు అత్యాధునిక ఆయుధాలు కావాలని జెలెన్ స్కీ చెప్పారు. ముఖ్యంగా అమెరికా క్షిపణి రక్షణ వ్యవస్థలు అవసరమని ఆయన యూరప్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడి తర్వాత పోలాండ్ దాని మిత్రదేశాలు తమ గగనతల భద్రతను నిర్ధారించడానికి తమ విమానాలను అప్రమత్తం చేశాయి.

## అమెరికా బంకర్ బాంబు కంటే ప్రమాదకరం




భారత్ అత్యాధునిక ఆయుధాలు సమకూర్చుకుంటుంది. అమెరికా కంటే బంకర్ బాంబును మరింత ప్రమాదకరమైనదిగా రూపొందిస్తోంది. అది భూమి లోపలికి 100 మీటర్లు చొచ్చుకుపోయి శత్రువుల స్థావరాలను సర్వ నాశనం చేస్తుంది.ఇందులో రెండు కొత్త వెర్షన్లు ఉన్నాయి. అగ్నిV యొక్క అసలు వెర్షన్ కంటే 2500 కి.మీ తక్కువ పరిధిని కలిగి ఉంటాయి, కానీ వాటి విధ్వంసక శక్తి .. ఖచ్చితత్వం వాటిని భారతదేశ అమ్ముల పొదిలో ఒక బలీయమైన ఆయుధంగా మారుస్తాయి.

**శత్రువు భూ గర్భస్థావరాలు ధ్వంసం..**

జూన్ 22న, అమెరికా తన B2 బాంబర్ విమానాల నుండి ఇరాన్‌లోని ఫోర్డో అణు ఫ్యాక్టరీపై బంకర్‌బస్టర్ బాంబులను ప్రయోగించింది. ఈ వైమానిక దాడిలో ఇరాన్ యొక్క ప్రధాన అణు స్థావరం చాలా నష్టపోయింది. వాస్తవానికి ఇరాన్ పర్వతాల మధ్య భూమికి 100 మీటర్ల దిగువన ఫోర్డో అణు కర్మాగారాన్ని నిర్మించింది. ఇది సాధారణ పేలుడు ద్వారా దెబ్బతినదు. అందుకే అమెరికా ఈ అణు కర్మాగారంపై బంకర్‌బస్టర్ బాంబులను వేయాలని నిర్ణయించుకుంది. ఈ బాంబులు మొదట 60 నుండి 70 మీటర్ల రంధ్రం చేయడం ద్వారా భూమిలోకి చొచ్చుకుపోయి..ఆపై పేలిపోతాయి. అంటే ఈ బాంబులను శత్రువు యొక్క భూగర్భ సౌకర్యాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

**శక్తివంతమైన క్షిపణి వ్యవస్థ అభివృద్ధి..**

ఇప్పుడు భారత్ అంతకంటే రెండింతలు శక్తివంతమైన బాంబులను తయారు చేసేందుకు రెడీ అయ్యింది. పొరుగు దేశాల కవ్వింపు చర్యలకు చెక్ పెట్టేందుకు ఆయుధ సంపత్తిని పెంచుకుంటోంది. ఎవరు తోక జాడించినా తన బలమైన బాంబులతో సమాధానం చెప్పడానికి సిద్ధమయ్యింది. అందుకే భారతదేశం కూడా అధునాతన బంకర్‌బస్టర్ బాంబులను అభివృద్ధి చేయడానికి తన ప్రయత్నాలను వేగవంతం చేసింది. ఇటీవలి ప్రపంచ సంఘర్షణల నుండి పాఠాలు నేర్చుకుంది. శత్రు అణు స్థావరాలు.. లోతైన భూగర్భంలో నిర్మించిన ఇతర వ్యూహాత్మక మౌలిక సదుపాయాలను ఢీకొట్టగల సామర్థ్యం గల కొత్త శక్తివంతమైన క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. దీని ద్వారా దేశం భవిష్యత్‌లో ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా యుద్ధానికి సిద్ధం అనేలా రెడీ అవుతోంది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (DRDO) అగ్నిV ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని అభివృద్ధి చేస్తోంది. అగ్నిV యొక్క అసలు వెర్షన్ 5000 కిలోమీటర్లకు పైగా పరిధిని కలిగి ఉంటుంది. ఈ క్షిపణి సాధారణంగా అణు వార్‌హెడ్‌ను కలిగి ఉంటుంది. దీని సవరించడంతో వెర్షన్ 7500 కిలోల భారీ బంకర్‌బస్టర్ వార్‌హెడ్‌ను మోయగల సంప్రదాయ ఆయుధం అవుతుంది

**100 మీటర్ల దిగువన నిర్మించిన శత్రు స్థావరాలు నాశనం**

బలమైన కాంక్రీటు పొరల కింద నిర్మించిన శత్రు సైనిక .. వ్యూహాత్మక స్థావరాలపై దాడి చేయడానికి రూపొందించబడిన ఈ క్షిపణి పేలిపోయే ముందు 80 నుండి 100 మీటర్ల వరకు భూమిలోకి రంధ్రం చేస్తుంది. భారతదేశం అభివృద్ధి చేసిన ఈ క్షిపణి అమెరికా సామర్థ్యాలకు అనుగుణంగా ఉండాలనే ఉద్దేశ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవల ఇరాన్ యొక్క ఫోర్డో అణు కర్మాగారంపై దాడి చేయడానికి ప్రపంచంలోనే అతిపెద్ద సాంప్రదాయ బంకర్‌బస్టర్ బాంబు GBU57/Aని ఉపయోగించింది. ఇరాన్ అణు కర్మాగారంపై అమెరికా మొత్తం 14 GBU 57/A బాంబులను జారవిడిచింది.

**తక్కువ ఖర్చుతో బంకర్-బస్టర్ బాంబుల ప్రయోగం**

భారతదేశం అభివృద్ధి చేస్తున్న GBU57/A యొక్క స్వదేశీ వెర్షన్ ఎక్కువ లోతుకు చొచ్చుకుపోయే లక్ష్యంతో దీన్ని రూపొందిస్తున్నారు. US GBU57/A బాంబులను వేయడానికి ఖరీదైన బాంబర్లు అవసరం. దీనికి విరుద్ధంగా, భారతదేశం తన బంకర్‌బస్టర్ బాంబులను క్షిపణుల ద్వారా లక్ష్యానికి చేరవేయడానికి రూపొందిస్తోంది. దీని అర్థం భారతీయ బంకర్‌బస్టర్ బాంబులను ప్రయోగించడానికి అయ్యే ఖర్చు తక్కువగా ఉంటుంది. ఖరీదైన బాంబర్ల అవసరం ఉండదు. ఇది మనదేశానికి ప్రపంచ ఆయుధ మార్కెట్‌లో పెద్ద ఊపును ఇస్తుంది. అగ్నిV యొక్క రెండు కొత్త వెర్షన్లు అభివృద్ధి చేయబడుతున్నాయి. ఒకటి భూమి పైన ఉన్న లక్ష్యాల కోసం ఎయిర్‌బర్స్ట్ వార్‌హెడ్‌ను కలిగి ఉంటుంది, మరొకటి గట్టిపడిన భూగర్భ నిర్మాణాలను చొచ్చుకుపోయేలా రూపొందించబడిన లోతుగా చొచ్చుకుపోయే క్షిపణి. ఇది GBU 57 మాదిరిగానే ఉంటుంది. కానీ చాలా పెద్ద పేలోడ్‌తో ఉంటుంది.

**8 టన్నుల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు**

అభివృద్ధి చేయబడుతున్న అగ్నిV యొక్క రెండు వెర్షన్లు దాదాపు 8 టన్నుల బరువున్న వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలవు, ఇవి ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన సాంప్రదాయ ఆయుధాలలో ఒకటిగా నిలిచాయి. రెండు కొత్త వెర్షన్లు అగ్నిV యొక్క అసలు వెర్షన్‌తో పోలిస్తే 2,500 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటాయి. కానీ వాటి విధ్వంసక శక్తి ఖచ్చితత్వంగా ఉంటుంది. ఈ రెండు ఆయుధాలు పాకిస్తాన్ , చైనా వంటి శత్రువుల కమాండ్ కంట్రోల్ కేంద్రాలు, క్షిపణి ప్రదేశాలు ఇతర ముఖ్యమైన సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడానికి చాలా ముఖ్యమైనవి.
ఈ క్షిపణుల వేగం మాక్ 8 నుంచి మాక్ 20 (ధ్వని వేగం కంటే 8 నుండి 20 రెట్లు) మధ్య ఉంటుందని అంచనా. ఇలాంటి వాటిని హైపర్‌సోనిక్ ఆయుధాల వర్గంలోకి తీసుకువస్తుంది. అవి వేగంలో US బంకర్‌బస్టర్ ఆయుధ వ్యవస్థలతో పోల్చవచ్చు, కానీ పేలోడ్ మోసే సామర్థ్యాన్ని చాలా ఎక్కువగా కలిగి ఉంటాయి. అటువంటి ఆయుధ వ్యవస్థలను స్వదేశీంగా అభివృద్ధి చేస్తుంది.

# హెవీవెయిట్స్ పతనంతో నష్టపోయిన సూచీలు!




ఇన్వెస్టర్లకు లాభాల స్వీకరణకు దిగడంతో బెంచ్‌మార్క్ సూచీలు సోమవారం ఎరుపెక్కాయి. యాక్సిస్ బ్యాంకు, కొటక్ బ్యాంకు, హైరో మోటో, మారుతీ వంటి హెవీ వెయిట్స్ షేర్లు పతనమవ్వడంతో నష్టాల్లో ముగిశాయి. పీఎస్ బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లు మాత్రం దూకుడు కనబరిచాయి. సూచీలు మోస్తరు నష్టాల్లోకి జారుకోవడం కన్సాలిడేషన్ కొనసాగింపును సూచిస్తోంది. మరోవైపు అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మొత్తంగా నిఫ్టీ 120, సెన్సెక్స్ 452 పాయింట్ల మేర నష్టపోయాయి.

క్రితం సెషన్లో 84,058 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ సోమవారం 84,027 వద్ద మొదలైంది. 83,482 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 84,027 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 452 పాయింట్ల నష్టంతో 83,606 వద్ద ముగిసింది. 25,661 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 25,473 వద్ద కనిష్ఠ, 25,669 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 120 పాయింట్లు తగ్గి 25,517 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 131 పాయింట్లు పతనమై 57,312 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ50లో 20 కంపెనీలు లాభపడగా 30 నష్టపోయాయి. ట్రెంట్, బీఈఎల్, ఎస్బీఐ, ఇండస్ఇండ్ బ్యాంకు, జియో ఫైనాన్స్ టాప్ గెయినర్స్. టాటా కన్జూమర్, కొటక్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హీరోమోటో, మారుతీ ఎక్కువ నష్టపోయాయి. నేడు పీఎస్‌యూ బ్యాంకు, ఫైనాన్స్, హెల్త్‌కేర్, కన్జూమర్ డ్యూరబుల్, ఫార్మా, మీడియా, ఐటీ సూచీలు ఎగిశాయి. ప్రైవేటు బ్యాంకు, రియాల్టి, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ, చమురు సూచీలు పతనమయ్యాయి.

ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ బయ్యర్లకు అనుకూలంగా మారింది. మొతతం 3052 స్టాక్స్ ట్రేడవ్వగా 1756 లాభపడ్డాయి. 1188 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 93 కంపెనీల షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 26 షేర్లు తాకాయి. అప్పర్ సర్క్యూటును 144, లోయర్ సర్క్యూటును 67 చేరాయి.

కల్పతరూ షేర్లు మంగళవారం ఫ్లాటుగా నమోదవ్వొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డాలరుతో పోలిస్తే రూపాయి 26 పైసలు బలహీనపడి 85.75 వద్ద స్థిరపడింది. రూ.1304 టార్గెట్ ధరతో యూనోమిండాకు సీఎల్ఎస్ఏ ఔట్ పర్ఫామ్ రేటింగ్ ఇచ్చింది. రూ.1901 కోట్ల భారత్‌నెట్ ప్రాజెక్టు కోసం బీఎస్ఎన్‌తో ఐటీఐ ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా కంపెనీ కోస్టల్ మెకానిక్స్‌తో రిలయన్స్ ఇన్ఫ్రా ఒప్పందం కుదుర్చుకుంది. టాల్చర్ ఫర్టిలైజర్‌లో 106 కోట్ల షేర్లను గెయిల్ ఇండియా తీసుకోనుంది. ఇన్సూరెన్స్ రంగంలో మార్కెట్ పెనట్రేషన్ కోసం ఎల్ఐసీతో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఆర్థిక ఏడాదిలో ఒక్కో షేరుకు రూ.15 తుది డివిడెండు ఇవ్వాలని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సూచించింది. జులై 8 నాటికి అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం కొలిక్కి రావొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. రూ.3580 టార్గెట్ ధరతో టొరెంట్ ఫార్మాకు నొమురా న్యూట్రల్ రేటింగ్ కొనసాగించింది.

**మూర్తి నాయుడు పాదం**
**నిఫ్ట్ మాస్టర్**
**స్టాక్ మార్కెట్ అనలిస్ట్**
**+91 988 555 9709**




## టాటా స్టీల్‌కు షోకాజ్ నోటీసులు

దేశంలోని అతిపెద్ద స్టీల్ కంపెనీలలో ఒకటైన టాటా స్టీల్ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అవకతవకలకు సంబంధించి భారీ పన్ను నోటీసులను అందుకుంది. 201819 నుంచి 202223 మధ్య కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా రూ. 1,000 కోట్లకు పైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందిన ఆరోపణలపై రూ. 1,007 కోట్ల షోకాజ్ నోటీసులతో పాటు టాక్స్ డిమాండ్ నోటీసులను అందుకున్నట్టు కంపెనీ తెలిపింది. నోటీసులు అందిన 30 రోజుల్లోగా కంపెనీ జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ సెంట్రల్ జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ అదనపు/జాయింట్ కమిషనర్ ముందు హాజరు కావాలని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రో ఉత్పత్తులు?



పెట్రోల్ ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని పీడబ్ల్యూసీ ఇండియా తన నివేదికలో తెలిపింది. వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను శ్లాబ్‌ల సంఖ్యను తగ్గించాలని చెప్పింది. దీని ద్వారా పన్ను పరిధిని విస్తరించాలని సూచిస్తూ సోమవారం నివేదికను విడుదల చేసింది. దేశంలో జీఎస్టీ విధానం ఇప్పుడు ప్రపంచ వాణిజ్యానికి అనుగుణంగా మారే కీలకమైన దశలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో తయారీ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం పెరుగుతోంది. ఈ క్రమంలో సరైన నిర్ణయాలతో, పెట్టుబడిదారులకు అనుకూలమైన, అంతర్జాతీయంగా పోటీతో కూడిన జీఎస్టీ ఫ్రేమ్‌వర్క్ అవసరం ఉందని నివేదిక అభిప్రాయపడింది.



## టెస్లాకు ఇంట్రెస్ట్ లేదు!




టెస్లాకు భారత్ లో తయారీ ప్లాంటును ఏర్పాటు చేయడంపై పెద్ద ఇంట్రెస్ట్ లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రికుమారస్వామి తెలిపారు. మన దేశంలో కార్ల విక్రయాల కోసం షోరూమ్ లను ఓపెన్ చేయడంపై మాత్రమే కంపెనీ ఆసక్తిగా ఉందని తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు బడా కంపెనీలు ఎప్పుడు కావాలంటే అప్పుడు భారీ పరిశ్రమల శాఖ అప్లికేషన్ విండోస్ తిరిగి ప్రారంభించవచ్చు అన్నారు. జర్మనీ, అమెరికా, బ్రిటన్ సహా పలు దేశాల నుంచి వాహన దిగ్గజాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్

పుత్తడి ప్రియుల్లో ఆశలు చిగురించాయి. బంగారం ధరలు ధిగివస్తున్నాయి. మొన్నటి వరకు ఆకాశాన్ని తాగిన రేట్స్ క్రమంగా తగ్గుతున్నాయి. కమోడిటీ మార్కెట్లవైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపడంతో గోల్డ్ రేట్స్ లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం ముగియడంతో పసిడి ధరలు రోజు రోజుకు డౌన్ అవుతున్నాయి. రాబోయే రోజుల్లో మరింత బంగారం ధరలు మ రింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



## అనంత్ అంబానీ జీతం ఎంతో తెలుసా?



అపర కుబేరుడు ముకేశ్ అంబానీ ముద్దుల కొడుకు అనంత్ అంబానీ జీతం తెలిస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. కంపెనీ అందించే కమీషన్లు, లాభాల్లో వాటా..అలవెన్సులు కలిసి వార్షిక వేతన ప్యాకేజీ రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ఉంటుంది. ఈ విషయాన్ని తాజాగా వాటాదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ జారీ చేసిన నోటీసులో తెలిపారు. ఈ ఏడాది మే 1 నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల హోదాలో ఇషా, ఆకాశ్, అనంత్‌లను శాలరీ లభించదు. అయితే వారికి 20232024 ఆర్థిక సంవత్స

## క్రిప్టో పెట్టుబడులతోనూ ఆదాయానికి బాటలు

క్రిప్టో కరెన్సీకి రోజురోజుకు క్రేజ్ పెరుగుతోంది. బిట్ కాయిన్, ఇథేరియం లాంటి క్రిప్టో కరెన్సీల్లో ఎంతోమంది ఔత్సాహికులు పెట్టుబడులు పెడుతున్నారు. ఇందులో పెట్టుబడి పెట్టగానే మదుపరుల పని పూర్తి కాదు. ఆ తర్వాతే అసలు పని మొదలవుతుంది. మన పేరుపై ఉన్న క్రిప్టో అసెట్‌ను ట్రాక్ చేస్తూ సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకొని లాభాన్ని పొందాలి. పర్యవేక్షణ లేకుంటే నష్టాల ఊబిలో కూరుకుపోయే ముప్పు ఉంటుంది. లాభాలు గడించాలి, ఆదాయం పొందాలనే ఆశతోనే ప్రజలు క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతుంటారు. మన దగ్గర ఏదైనా కంపెనీ షేర్లు ఉంటే వాటిని షార్ట్ సెల్లర్‌కు అప్పుగా ఇచ్చి, వారి నుంచి కొంత ఛార్జీని తీసుకోవచ్చు. క్రిప్టో కరెన్సీ మార్కెట్‌కు కూడా ఈ రూల్ వర్తిస్తుంది.

# ఇన్వెస్టర్స్ అలర్ట్.. 2025 ద్వితీయార్థం ఎలా ఉంటుందంటే!




ఈ ఏడాది మొదలై ఆరు నెలలు పూర్తయింది. అంటే తొలి అర్ధభాగం ముగిసింది. నేటి నుంచి ద్వితీయార్థం మొదలవుతోంది. ఈ కాలంలో భారత స్టాక్ మార్కెట్లు అనేక కీలక అంశాల ఆధారంగా చలిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. గ్లోబల్ ఎకానమీ, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, కంపెనీల ఆదాయాలు, రాజకీయ స్థిరత్వం వంటి అంశాల ప్రభావం సూచీలపై గణనీయంగా ఉంటుందని అంటున్నారు. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం 2025 డిసెంబర్ ముగిసే నాటికి ఎన్ఎస్ఈ నిఫ్టీ 26,000 నుంచి 27,000 పాయింట్ల మధ్య ఉండవచ్చని వారు భావిస్తున్నారు.

**ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం కీలకం**

భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.87% వృద్ధిని సాధించే అవకాశం ఉందని అంచనా. అయితే ప్రపంచ ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, ముడి చమురు ధరలు, సప్లయి చైన్ సమస్యలు మార్కెట్‌పై ప్రభావం చూపనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను స్థిరంగా కొనసాగిస్తే స్టాక్ మార్కెట్‌కు సానుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ ద్రవ్యోల్బణం అదుపు తప్పితే ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచక తప్పదు. ఈ నిర్ణయం మార్కెట్‌ను ఒత్తిడికి గురి చేయవచ్చు.

**కంపెనీల ఆదాయాలు**

బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాలు 2025లో బలంగా ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్రీన్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పెట్టుబడులు పెరగొచ్చని చెప్తున్నారు. ఈ రంగాల్లోని కంపెనీల ఆదాయాలు పెరగొచ్చు. గ్లోబల్ మార్కెట్‌లలో అస్థిరత, జియోపొలిటికల్ టెన్షన్స్ వంటివి మార్కెట్‌ను కొంత అస్థిరంగా మార్చవచ్చు.

**ఇన్వెస్టర్లకు సూచన**

మార్కెట్‌లో హెచ్చుతగ్గులు సహజమని, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియో, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా రిస్క్‌ను తగ్గించుకోవచ్చు. నిఫ్టీ 27,000 వరకు వెళ్లొచ్చని అదే సమయంలో జాగ్రత్తగా పెట్టుబడులు పెట్టాలన్నది వారి సలహా.

**2025 ద్వితీయార్థంలో ఏ రంగాలు పెరగొచ్చు?**

**టెక్నాలజీ, ఐటీ:**

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, 5G రోల్‌అవుట్, ఎఐఎస్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) వంటి ఆధునిక సాంకేతికతలు ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. భారత ఐటీ రంగం గ్లోబల్ అవుట్‌సోర్సింగ్ డిమాండ్ వల్ల పెరుగుతోంది. 2025 చివరికి ఈ రంగం $300 బిలియన్ మార్కెట్ సైజ్‌ని అందుకోవచ్చని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేస్తున్నాయి. డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, డిజిటల్ టెక్నాలజీ ఇందుకు ఊతమిస్తోంది.

**హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్:**

వృద్ధాప్య జనాభా, జీవన శైలి సంబంధిత వ్యాధులు, పెరుగుతున్న ఆరోగ్య ఖర్చు ఈ రంగాన్ని ముందుకు తీసుకువెళ్తాయి. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు 100 మిలియన్ మందికి పైగా ప్రయోజనం చేకూరుస్తోంది. ఈ రంగం 1218% వృద్ధిని సాధించే అవకాశం ఉందని కొన్ని నివేదికలు చెప్తున్నాయి. ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్స్, అందుబాటు ధరల్లో మందుల డిమాండ్ కీలకంగా మారనున్నాయి.

**రిన్యూయబుల్ ఎనర్జీ:**

భారత ప్రభుత్వం 2030 లోగా 500 GW నాన్‌ఫాసిల్ ఫ్యూల్ ఎనర్జీని లక్ష్యంగా పెట్టుకుంది. సౌర, వాయు, బయో ఎనర్జీ ప్రాజెక్టులు ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. 2024 నవంబర్‌లో భారత్ 200 GW రిన్యూయబుల్ ఎనర్జీ మార్కును అధిగమించింది. ఈ రంగం 1825% వృద్ధి సాధిస్తుందని అంచనా.

**కన్స్యూమర్ గుడ్స్ (FMCG):**

పెరుగుతున్న ఆదాయాలు, మారుతున్న జీవన శైలి, నగరీకరణ ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. హెల్తీ/ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డిమాండ్ పెరుగుతోంది. ఈ రంగం 812% వృద్ధిని సాధించే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు. ఈకామర్స్, డిజిటల్ మార్కెటింగ్ కీలకం అవుతాయి.

**ఆటోమొబైల్:**

పెరుగుతున్న ఆదాయాలు, నగరీకరణ, ఎలక్ట్రిక్ వాహనాల (EVs) విస్తరణ ఈ రంగాన్ని ముందుకు తీసుకువెళ్తాయి. ఆటోమోటివ్ మిషన్ ప్లాన్ 201626 మద్దతూ ఉంది. ఈ రంగం భారత GDPలో 7% వాటా కలిగి ఉండటమే కాకుండా ఉద్యోగాలను సృష్టిస్తోంది.

**ఫైనాన్షియల్ సర్వీసెస్:**

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఫిన్‌టెక్ మోడర్నైజేషన్, పెరుగుతున్న ఇన్సూరెన్స్ కవరేజ్ ఈ రంగానికి ఊతమిస్తున్నాయి. పేటీఎం, ఫోన్‌పే వంటి కంపెనీలు ఈ రంగాన్ని నడిపిస్తున్నాయి. ఈ రంగం 2025లో వేగంగా పెరుగుతోందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. బ్లాక్‌చైన్, ఎఐఎస్ డ్రివెన్ టూల్స్ గేమ్‌చేంజర్స్‌గా కనిపిస్తున్నాయి.



# ఫైనల్లో నిఖత్ జరీన్

నిఖత్ జరీన్.. ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్స్ లో తనకంటూ ఓ మైలు రాయిని ఫిక్స్ చేసుకుంది. లేటెస్ట్ గా ఎలైట్ ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్ లో నిఖత్ జరీన్ విజయ యాత్ర కొనసాగుతోంది. తన పంచ్ పవర్‌తో వరుసగా ప్రత్యర్థులను మట్టికరిపిస్తూ.. ఆమె ఫైనల్లో అడుగుపెట్టింది. సోమవారం జరిగిన 51 కిలోల విభాగం సెమీస్‌లో అలవోకగా గెలుపొందింది. రెండుసార్లు ఛాంపియన్ అయిన ఆమె బాక్సర్ లక్ష్యను 50తో చిత్తు చేసి టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. ఫైనల్లో జ్యోతితో అమీతుమీ తేల్చుకోనుంది ఒలింపిక్ విజేత. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఎలైట్ ఉమెన్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నిఖత్ జరీన్ సహా ఫేవరెట్ బాక్సర్లు పంజా విసిరారు. టోక్యోలో కాంస్యం గెలుపొందిన లొవ్లీనా బొర్గొహైన్ సైతం ఫైనల్ ఫైట్ కు అర్హత సాధించింది. 75 కిలోల విభాగంతో తనకు తిరుగులేదని చాటిన లొవ్లీనా ఫస్ట్ రౌండ్ లోనే స్టాపేజ్ ద్వారా ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్నేహను ఓడించింది. మూడేళ్ల క్రితం జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణంతో మెరిసిన నీతూ గంగా టైటిల్ పోరులో నిలిచింది. ఉత్కంఠగా సాగిన 48 కిలోల సెమీ ఫైనల్లో రైల్వేకు చెందిన మంజూ రాణికి ఆమె చెక్ పెట్టింది. టైటిల్ కోసం నీతూ శాయ్ బాక్సర్ చంచల్‌తో తలపడనుంది. ఇక 80 కిలోల సెమీస్‌లో సత్తా చాటిన స్వీటీ బోరా ఆలిండియా పోలీస్ బాక్సర్ బబితా బిష్త్‌ను ఇంటికి పంపింది.




# ద్రవిడ్ రికార్డ్ పై యశస్వి జైస్వాల్ టార్గెట్..

యశస్వి జైస్వాల్.. టెస్ట్ క్రికెట్ లో ఓ మైలురాయికి అడుగు దూరంలోనే ఉన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమిండియా తరపున అత్యంత వేగంగా 2000 పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచే అవకాశానికి చేరువగా వచ్చాడు. ప్రస్తుతం ఆ రికార్డు సంయుక్తంగా.. రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ పేరు మీద ఉంది. వీరిద్దరూ ఈ ఫీట్‌ను 40 ఇన్నింగ్స్‌ల్లో సాధించారు. మొదట ద్రవిడ్ 1999లో న్యూజిలాండ్‌పై, వీరేంద్ర సెహ్వాగ్ 2004లో ఆస్ట్రేలియాపై ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. యశస్వి జైస్వాల్ 2023 జులైలో వెస్టిండీస్‌తో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటి వరకు 38 ఇన్నింగ్స్‌ల్లో 52.86 యావరేజ్‌తో 1903 పరుగులు చేశాడు. జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియాకు జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో జైస్వాల్ మరో 97 పరుగులు సాధిస్తే.. ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌ను అధిగమించే అవకాశం ఉంది. లీడ్స్‌లో హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 159 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విఫలమయ్యాడు. 11 బంతుల్లో కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ వైపు తన పయనం మొదలుపెట్టాడు.




# డుప్లెసిస్ హిస్టరీ క్రియేట్

40 ఏళ్లు.. క్రికెట్ లో ఇది రిటైర్‌మెంట్ ఏజ్. బట్ కొందరు ప్లేయర్లు 36 నుంచి 40 ఏళ్ల లోపు రిటైరైతే, మరికొందరు 40 దాటాక కెరీర్‌కు గుడ్‌బై చెబుతుంటారు. బ్యాటర్లలో ఎక్కువ వరకు నలభై వచ్చే లోపే ఆట నుంచి రిటైర్ అవుతారు. ఆ వయసులో హ్యాండ్ ఐ కోఆర్డినేషన్, ఫిట్‌నెస్‌ను మెయింటెయిన్ చేస్తూ కాంపిటేషన్ ను తట్టుకొని గేమ్‌లో కొనసాగడం అంత ఈజీ కాదు. అయితే సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ ఫాఫ్ డుప్లెసిస్ మాత్రం ఆటకు వయసుతో సంబంధం లేదని ప్రూవ్ చేస్తున్నాడు. రిటైర్ అయ్యే వయసులో రన్స్ తో హిస్టరీ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా అద్భుత సెంచరీతో చరిత్ర సృష్టించాడు. తాజాగా మేజర్ లీగ్ క్రికెట్ 2025లో శతకంతో మెరిశాడు డుప్లెసిస్. టెక్సాస్ సూపర్ కింగ్స్‌కు సారథిగా వ్యవహరిస్తున్న ఫాఫ్.. ఎంఐ న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో 53 బంతుల్లో 103 పరుగుల ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 5 బౌండరీలు, 9 భారీ సిక్సులు ఉన్నాయి. 194 స్ట్రయిక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన డుప్లెసిస్.. ట్రెంట్ బౌల్ట్ సహా ప్రత్యర్థి బౌలర్లందర్నీ బౌండరీ దాటేలా చేశారు. ఈ క్రమంలో శతకం మార్క్‌ను అందుకున్నాడు. అతడి టీ20 కెరీర్‌లో ఇది 8వ సెంచరీ కావడం విశేషం. పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్ల జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ, ఇంగ్లండ్ టాప్ బ్యాటర్ జోస్ బట్లర్ తో కలసి ఎనిమిదో స్థానాన్ని దక్కించుకున్నాడు డుప్లెసిస్. అదే సమయంలో మేజర్ క్రికెట్ లీగ్‌లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్‌గా అతడు నెవర్ బిఫోర్ రికార్డ్ క్రియేట్ చేశాడు. గతంలో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్లపై శతకాలు బాదిన ఫాఫ్.. ఎంఐపై తాజా సెంచరీతో ఎంఎల్‌సీలో ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకున్నాడు.




# ఆయుష్ కెరియర్‌లో ఫస్ట్ టైటిల్ కైవసం

భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి కెరియర్ లో తొలి బీడబ్ల్యూఎఫ్ టూర్ టైటిల్ సాధించాడు. యూఎస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో విజేతగా అవతరించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో మూడో సీడ్‌కు షాకిచ్చి.. మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. ఈ సీజన్‌లో భారత షట్లర్ల తరపున మొదటి టైటిల్ దేశానికి అందించాడు. అయితే.. మహిళల సింగిల్స్‌లో ఫైనల్ చేరిన తన్వీ శర్మ రన్నరప్ తో సరిపెట్టుకుంది. యూఎస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో ఆయుష్ సంచలన విజయాలతో ఔరా అనిపించాడు. సెమీ ఫైనల్లో చౌ థియెన్ చెన్ పై అద్భుత విక్టరీతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు ఆయుష్. అతడిపై భారత షట్లర్‌కు ఇది మూడో విజయం. టైటిల్ పోరులో 20 ఏళ్ల ఆయుష్ ధాటికి యాంగ్ నిలవలేకపోయాడు. 47 నిమిషాల పాటు సాగిన పోరులో 2118, 2113తో ప్రత్యర్థిని మట్టికరిపించి కలల ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. 'ఈ విజయం నాకు చాలా అమూల్యమైంది. సీనియర్ విభాగంలో నేను గెలుపొందిన ఫస్ట్ టైటిల్ ఇది. సో నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీ ద్వారా ఎన్నో సానుకూలాంశాలు నేర్చుకున్నా. ఇక్కడ నేను అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాను. వచ్చేవారం మొదలవ్వనున్న కెనడా ఓపెన్ మీద దృష్టి సారించాలనుకుంటున్నా అని ఆయుష్ భావోద్వేగంతో చెప్పాడు. మహిళల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన తన్వీ శర్మ ఆఖరి మెట్టుపై తడబడింది. మూడు సెట్ల హోరాహోరీ పోరులో అమెరికాకు చెందిన టాప్ సీడ్ బీవెన్ ఝూంగ్ చేతిలో ఓడిపోయింది. రన్నరప్‌గా నిలవడం బాధగానే ఉంది. అయినా సరే నా ప్రదర్శన పట్ల సంతోషంగానే ఉన్నాను. ఫైనల్ మ్యాచ్‌కు ముందు నేను కొంచెం నెర్వస్‌గా ఫీలయ్యాను. పైగా చాలా పొరపాట్లు కూడా చేశాను. నా కెరియర్లో తొలి సూపర్ 300 ఫైనల్ ఇది. ఛాంపియన్‌గా నిలిస్తే ఆ సంబురం వేరేలా ఉండేది అని తన్వీ అన్నారు.

# బీసీసీఐకి ఏబీడీ స్ట్రాంగ్ వార్నింగ్..

ఇండియా పేస్ రేసర్ జస్ ప్రీత్ బుమ్రా విషయంలో ఆ తప్పు చేయొద్దని అంటున్నాడు ఏబీ డివిలియర్స్. అతడి వర్క్ లోడ్ విషయంలో నిర్ణయం తీసుకునే ముందు ఒకటికి, పదిసార్లు ఆలోచించుకోవాలని చెబుతున్నాడు. దీనికి బుమ్రా విషయంలో భారత క్రికెట్ బోర్డు, టీమ్ మేనేజ్‌మెంట్ భయపడుతుండటమే కారణం. ఇంగ్లండ్ సిరీస్‌లో ఈ స్పీడ్‌స్టర్ 3 టెస్టులే ఆడతాడని, అన్ని మ్యాచులు ఆడడని అటు నుంచి బీసీసీఐ, ఇటు నుంచి టీమ్ మేనేజ్‌మెంట్ చెబుతుండటంపై ఏబీడీ సీరియస్ అయ్యాడు. బుమ్రా దునియాలోనే నంబర్ వన్ బౌలర్. 5 టెస్టుల సిరీస్‌లో కేవలం మూడు మ్యాచుల్లోనే అతడ్ని ఆడించాలని అనుకోవడం సరైన నిర్ణయం కాదు. అతడ్ని పూర్తి సిరీస్‌లో ఆడించాలి. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ పేరుతో బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలనుకోవడం సరికాదు. ఆ తప్పు అస్సలు చేయొద్దు. ఒకవేళ ఈ పేసర్‌కు రెస్ట్ ఇవ్వాలని అనుకుంటే వన్డేలు, టీ20ల్లో ఆడించొద్దు. అంతేగానీ టెస్టుల్లో మాత్రం అతడి సేవల్ని పూర్తిగా వాడుకోవాలి అని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు ఏబీడీ. సౌతాఫ్రికా టీమ్‌కు తాను కెప్టెన్‌గా ఉన్నప్పుడు డేల్ స్టెయిన్ వర్క్ లోడ్ విషయంలో కొన్ని కీలకమైన జాగ్రత్తలు తీసుకున్నామని డివిలియర్స్ అన్నాడు. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి బడా జట్లతో జరిగే టెస్ట్ సిరీస్‌ల్లోనే అతడ్ని ఆడించేవాళ్లమని గుర్తుచేశాడు ఏబీడీ. టీ20, వన్డే మ్యాచుల్లో స్టెయిన్‌కు రెస్ట్ ఇచ్చేవాళ్లమని తెలిపాడు. టీమిండియా కూడా బుమ్రా విషయంలో ఇలాగే వ్యవహరించాలని.. అతడ్ని సేవల్ని సమర్థంగా, జాగ్రత్తగా వాడుకోవాలని డివిలియర్స్ సూచించాడు. మరి.. జస్ప్రీత్ బుమ్రా విషయంలో టీమిండియా ఎలా వ్యవహరిస్తుందో చూడాలి. ఇక జస్పీత్ బుమ్రా ఇప్పటికే పలు కీలక రికార్డ్ లు క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.







# అరె వా.. త్రివిక్రమ్ కాంపౌండ్ లో రానా..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో భారీ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ లాక్ అయినట్లు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. బన్నీ చేయాల్సిన స్క్రిప్ట్ తిరిగి తిరిగి తారక్ వద్దకు చేరినట్లు వినిపిస్తుంది. బన్నీ అట్లీకి లాక్ అయిన తర్వాత ఇదే స్టోరీ రామ్ చరణ్ వద్దకు వెళ్లిందని ప్రచారంలోకి వచ్చింది. ఈ క్రమంలో లేటెస్ట్ గా ఓ కొత్త టాపిక్ మళ్లీ వైరల్ అవుతుంది. ఈ కథలో దగ్గుబాటి రానా ఎంటర్ అవుతున్నాడట. ఇందులో విలన్ క్యారెక్టర్ కు రానాని తీసుకుంటున్నట్లు టాక్. ఈ క్యారెక్టర్ ఒక స్వామిజీ తరహాలో ఉంటుందని... మెయిన్ విలన్ రోల్ గా ఉంటుందని టాక్. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. హీరో రానా కూడా రజనీకాంత్ హీరోగా యాక్ట్ చేసిన వేట్టయాన్ మూవీ తర్వాత ఏ ప్రాజెక్ట్ ను యాక్సెప్ట్ చేయలేదు. అటు హీరోగానూ కనిపించలేదు. ఇటు విలన్ గానూ కనిపించలేదు. మధ్యలో ప్రొడ్యూసర్ గా మాత్రమే బిజీగా ఉన్నాడు. హిరణ్యకశిప ప్రాజెక్ట్ అనుకున్నా అది ఏమైందో తెలియలేదు. ఇలా కొంత కాలంగా రానా బండి లాగుతున్నాడు. ఇన్నాళ్ల తర్వాత తాజాగా గురూజీ రూపంలో మరో అవకాశం దక్కినట్లు అయింది. విలన్ పాత్రలు రానాకి కొత్తేం కాదు. బాహుబలితో పాన్ ఇండియాలోనే విలన్ గా ఫేమస్ అయ్యాడు. భల్లాల దేవ పాత్రతో తన కంటూ ఓ ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు. మళ్లీ అంతటి బలమైన పాత్రలు రాలేదు. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ ఆ రేంజ్ రోల్ ఇస్తున్నట్లే కనిపిస్తుంది. మరి ఈ క్యారెక్టర్ తో రానా కెరీర్ ఎటుకి మలుపు తిరుగుతుందో అనేది మరో క్వశ్చన్ మార్క. అయితే తివిక్రమ్ డైరెక్షన్ లో కాబట్టి రానా లాంటి ఆర్టిస్ట్ కి కన్ఫార్మ్ గా మంచి డెప్త్ ఉన్న క్యారెక్టర్ లభిస్తుందనే చెప్పాలి. మరి ఈ విషయంలో క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.




# అల్లరి నరేశ్ ఆల్కహాల్ ఫస్ట్ లుక్ పోస్టర్

టాలీవుడ్ హీరో అల్లరి నరేశ్ ప్రజంట్ కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఇక లేటెస్ట్ గా అల్లరి నరేశ్ పుట్టినరోజు స్పెషల్ గా ఆయన యాక్ట్ చేస్తున్న లేటెస్ట్ సినిమాలకు సంబంధించి పలు అప్డేట్స్ వస్తున్నాయి. కాగా, ప్రముఖ బ్యానర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో అల్లరి నరేశ్ హీరోగా ఓ సినిమాలో నటిస్తున్నాడు. అల్లరి నరేశ్ కెరీర్‌లో 63వ సినిమాగా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్‌ను తాజాగా రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాకి ఆల్కహాల్ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాలో అల్లరి నరేశ్ సరికొత్త లుక్‌తో కనిపిస్తుండటంతో అభిమానులు ఈ సినిమాలో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాని మెహర్ తేజ్ డైరెక్ట్ చేస్తుండగా నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. రుహాని శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు. ఇక లాస్ట్ గా వచ్చిన అల్లరి నరేష్ సినిమాలు అన్నీ సీరియస్ జానర్ లోనే ఉండటం మరో హైలెట్ గా నిలిచింది. దీంతో ఆడియన్స్ కి కూడా అల్లరి నరేష్ సినిమాలంటే ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోయాయి. ఎందుకంటే ఆయన సెలెక్ట్ చేసుకునే సబ్జెక్ట్ లో విషయం ఉంటుందనే థింకింగ్ రన్ అవుతుంది.




# కె ర్యాంప్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రజంట్ వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ సినిమాల్లో కెర్యాంప్ కూడా ఒకటి. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది. ఇక రీసెంట్ గా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం లుంగీ కట్టుకుని చాలా సింపుల్ లుక్‌లో కనిపించాడు. ఇక ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ కు ఎలాంటి కొదువ లేదని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను కన్ఫార్మ్ గా అట్రాక్ట్ చేసే విధంగా ఉండబోతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో అందాల భామ యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తుండగా జెయిన్స్ నాని డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా రాజేష్ దండ, శివ బొమ్మక్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తుండగా దీపావళి కానుకగా ఈ సినిమాని గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

# కుబేర క్లైమాక్స్ పై శేఖర్ కమ్ముల క్లారిటీ



టాలీవుడ్‌లో రీసెంట్‌గా రిలీజ్ అయిన సినిమా కుబేర బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాను దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేయగా అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న లీడ్ రోల్స్‌లో నటించారు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో పాటు కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. అందులో ఈ సినిమా క్లైమాక్స్‌పై కొందరు ప్రేక్షకులు పెదవి విరిచారు. ఈ సినిమా క్లైమాక్స్ చాలా రొటీన్‌గా ఉందని.. సినిమా కథకు తగ్గట్లుగా వైవిధ్యమైన క్లైమాక్స్ ప్లాన్ చేసి ఉండాల్సిందని పలువురు కామెంట్ చేశారు. అయితే, ఈ విషయంపై తాజాగా శేఖర్ కమ్ముల రెస్పాండ్ అయ్యారు. చాలా ఆలోచనల తర్వాత ప్రస్తుతం ఉన్న క్లైమాక్స్‌ను ఫిక్స్ చేశామని ఆయన అన్నారు. ఇక ఈ సినిమా నిడివిపై కూడా పలు విమర్శలు రాగా, సినిమా కంటెంట్ కోసం తాము డ్యూరేషన్ అలాగే పెట్టాల్సి వచ్చిందని శేఖర్ కమ్ముల అన్నారు. ఇక ఈ సినిమాకు తెలుగు బాక్సాఫీస్ దగ్గర మంచి రెస్పాన్స్ రాగా, వేరే భాషల్లో ఈ సినిమాకి నెగెటివ్ టాక్ వచ్చింది. కాగా ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా సునీల్ నారంగ్, పుస్కూరు రామ్ మోహన్ రావు ఈ సినిమాని ప్రొడ్యూస్ చేశారు.

# కన్నప్ప విషయంలో విష్ణు స్ట్రాటజీ ఫలించిందా?

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప మూవీ లేటెస్ట్ గా థియేటర్స్ లో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. మైథలాజికల్ జోనర్ లో రూపొందిన ఆ సినిమా.. వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ అయ్యి మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. రూ.50 కోట్ల క్లబ్ లో రీసెంట్ గా కన్నప్ప మూవీ చేరినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే కన్నప్ప మూవీని ఒక్క రూపాయి అడ్వాన్స్ తీసుకోకుండా తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్స్ లో రిలీజ్ చేశారని తెలుస్తోంది. ఇక పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సూపర్ హిట్ మూవీ సలార్ విషయంలో అదే జరిగింది. ముందు అడ్వాన్స్ తీసుకున్నా.. ఆ తర్వాత దానిని రిటర్న్ చేసి రిలీజ్ చేశారు. ఇప్పుడు ఆ ఫీట్ ను కన్నప్ప మేకర్స్ రిపీట్ చేశారు. అదే సమయంలో కన్నప్ప రిలీజ్ కు మూడు రోజుల ముందే ఫైనాన్షియల్ కమిట్మెంట్స్ ను విష్ణు క్లియర్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఆ రెండు విషయాలు ఎలా సాధ్యమయ్యాయనే ప్రశ్నకు మీడియా చిట్ చాట్ లో విష్ణు రెస్పాండ్ అయ్యారు. ప్రజంట్ ఆయన మాట్లాడిన వీడియో, చెప్పిన మాటలు.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నా పేరు మీద ఉన్న ఆస్తులన్నీ బ్యాంక్ లో పెట్టి ఫైనాన్స్ చేసుకున్నాం. ప్రతి రూపాయి కూడా అదే. జీవితంలో ఓ సమయం వస్తుంది. ఉన్న కాయిన్స్ ముందు పెట్టి.. హెడ్స్ ఆర్ టైల్స్.. హెడ్స్ అయితే గెలుస్తాం.. టైల్స్ అయితే ఓడిపోతాం.. కన్నప్పకు నా పరిస్థితి అదే. దేవుడి దయ.. కేవలం శివ లీల వల్ల గెలిచాను అని విష్ణు తెలిపారు. తాను ఇంకా అది నమ్మలేకపోతున్నట్లు చెప్పారు. సినిమాను నిజాయితీగా తీస్తే ఆడియన్స్ ఆదరిస్తారు అనడానికి కన్నప్ప ఒక నిదర్శనమని తెలిపారు. సినిమా విజయం ఆడియన్స్ దేనని అన్నారు. అయితే రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ తో ఏవీఏ ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్స్ పై మంచు మోహన్ బాబు సినిమాను నిర్మించనున్నట్లు సమాచారం. కాగా, సినిమా విషయానికొస్తే.. విష్ణు లీడ్ రోల్ లో కనిపించారు. ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటించారు. మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ప్రభాస్ రుద్ర క్యారెక్టర్ లో ఎంటర్ టైన్ చేశారు. వారితో పాటు శరత్ కుమార్, శివ బాలాజీ, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, మధుబాల, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, ఐశ్వర్య భాస్కరన్ సహా అనేక మంది నటీనటులు యాక్ట్ చేశారు. మంచి హిట్ ను కూడా అందుకున్నారు.

